# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 18, మార్చి 2023 | 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న మాధవానంద స్వామి



2లో...



## వరి రైతుల్లో ఆందోళన

2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతులు ఎండనకా, వాననకా అరుకాలం శ్రమించిన వరి పంటకు అగ్గి తెగులు సోకి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికీ 4 సార్లుపైనే మందు పిచికారీ చేసినా తెగులు నివారణ కాకపోవడంతో వరిపంట దిగుబడి వస్తదో రాదోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు కొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేస్తుంటారు. జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో 3 లక్షల ఎకరాల పైన వరిపంట సాగు చేస్తున్నారు. కాగా వేసంగిలో వరి పంట రైతులు ముందుగా నారు పోసి నాట్లు వేయడంతో బ్యాక్టీరియా వల్ల వరికాండానికి అగ్గి తెగులు ప్రారంభమయ్యింది.


వరిలో ఇప్పటికీ తగ్గని అగ్గి తెగులు
వరికి 4 సార్లపైనే మందుల పిచికారీ
ఆర్థికంగా నష్టపోతున్న రైతులు
ధాన్యం దిగుబడి తక్కువ వచ్చే అవకాశం
పెట్టుబడి వస్తదో రాదని రైతుల ఆవేదన




## సింగరేణి ఎన్నికలకు సమ్మర్ బ్రేకులు

వేసవిలో కరెంట్ డిమాండ్ అత్యధికం
తొలి త్రైమాసిక ఉత్పత్తి అతి ముఖ్యం
ఎన్నికలు జులై తరువాత సాఫీగా నిర్వహించాలని వినతి
రిటర్నింగ్ అధికారికి సూచించాలని కోర్టును కోరిన యాజమాన్యం
ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిసింది

2 లో..



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థకు వేసవి ఉత్పత్తి అత్యంత ముఖ్యమైనదని యాజమాన్యం రాష్ట్ర హైకోర్టుకు విన్నవించారు. ఎండాకాలం సమయం ఏప్రిల్, మే, జూన్ వేసవి ప్రభావంతో పాటు నూతన ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసిక నెలల బొగ్గు ఉత్పత్తి కూడా అత్యంత ప్రధానమని యాజమాన్యం భావిస్తున్నట్లు తెలుస్తుంది. వీటన్నింటికీ తోడు ఎండాకాలంలో పవర్ స్టేషన్‌ను పూర్తి స్థాయిలో బొగ్గును వినియోగిస్తారు.

## హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలి

- రెగ్యూలర్‌గా ఎఎన్సీ చెకప్‌లు చేయాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

**వేములవాడ, ప్రభాతవార్త :** గర్భిణీలలో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని, రక్తహీనత లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి, వెంటనే జిల్లా ఆసుపత్రికి పంపించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యారోగ్యశాఖ అధికారులు సిబ్బందిని ఆదేశించారు.



8 లో..

## ఉన్నత స్థితికి ఎదిగేందుకు దళిత బంధు ఉపకరిస్తుంది

నాడు కూలీలు... నేడు యజమానులు

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

## విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి

కెజిబివి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



2వ పేజీలో...

**ముత్తారం, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సూచించారు.

# వరి రైతుల్లో ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

వరి నారు పెట్టిన 15 రోజులకే మొగిపురుగు ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం కొద్ది రోజుల తర్వాత వరికి అగ్గితెగులు సోకడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అగ్గితెగులు నివారణకు మందులు పిచికారీ చేసినప్పటికీ అగ్గితెగులు నివారణ కావడం లేదు. జిల్లాలో 3 లక్షల ఎకరాల వరిపంట సాగుచేయగా 30 శాతం వరకు అగ్గితెగులు సోకడంతో పంట దిగుబడి తగ్గే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. ఈ యాసంగిలో దొడ్డు రకాలే ఘననీయంగా సాగు చేసినప్పటికీ మొగిపురుగు, అగ్గితెగులు, చీడపీడల ప్రభావంతో నాలుగు సార్లు పిచికారీ చేయగా పెట్టుబడి అధికం కావడం, పెట్టిన పెట్టుబడి వస్తదో రాదోనని భయబ్రాంతులకు గురౌతున్నారు. రైతులు విత్తన శుద్ధిచేయకుండా వరినారు పోయడం, నాటు వేసిన తరువాత 1 నుండి 15 రోజుల మధ్య తగిన మోతాదులో మందులు వాడకపోవడం, వాతావరణంలో మార్పులు, ఆకుపై నిలిస్తున్న తడి కారణంగా అగ్గితెగులు వస్తుంది. మోతాదుకు మించి యూరియా వినియోగించడంతో అగ్గితెగులు వచ్చే అవకాశం ఉంది. పొలంలో గట్లపైన ఉన్న కలుపు మొక్కలను తొలగించకపోయిన పిలకలు తొడిగే దశలో అగ్గితెగులు ప్రభావం చూపుతుంది. వరి ఆకుల మీద వెన్ను మెడ భాగాల మీద, ఆకులపై నూలు కండె ఆకారంతో గోధుమరంగు మచ్చలు ఏర్పడుతున్నాయి. ఈ మచ్చల మధ్యలో బూడిదె రంగు ఉంటుంది. అగ్గితెగులు ప్రథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలి. అగ్గితెగులు నిర్లక్ష్యం చేస్తే పంటకు మెడ విరిపు వచ్చే అవకాశం ఉంటుందని, అది జరిగితే వరి గొలకలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. తద్వారా దిగుబడి తగ్గుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

**రైతులకు వరిపంటపై ఎక్కువ పెట్టుబడి....** యాసంగి సీజన్‌లో వరి రైతులకు పెట్టుబడి అధికమైంది. వరి నాట్ల సమయంలో మొగిపురుగు నివారించడానికి రెండు మూడు సార్లు పురుగు మందులు వాడారు. నేడు అగ్గితెగులు నివారణకు మందులు, పురుగుమందు పిచికారీ మూడు నుండి నాలుగు సార్లు చేస్తున్నారు. ఒక్క సారి పిచికారి చేయడానికి రూ.2 వేల పైనే ఖర్చు అవుతుంది. ఈ యాసంగిలో ఇప్పటికే అగ్గితెగులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో 5 నుండి 6 సార్లు మందులు పిచికారీ చేయడంతో ఒక ఎకరాకు రూ.8 నుండి 10 వేలు అధనంగా ఖర్చు అవుతుందని



రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొగిపురుగు, అగ్గితెగులు ప్రభావంతో పెట్టుబడి అధికం అవుతుందని ఇతర ప్రాంతాలనుండి అప్పు తెచ్చి పంట పెట్టుబడి పెడుతున్నామని, వరి పంటలో నష్టం జరిగితే ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**అగ్గితెగులుపై వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి**
**సురేష్ జిల్లా వ్యవసాయ అధికారి**



వరికి అగ్గితెగులు సోకిన వెంటనే గమనించి, రైతులు నివారణ చర్యలు చేపట్టాలని, తెగులు నివారణకు ఐసోప్రొథాయేలేయన్ అనే మందును లీటర్‌నీటిలో 300 మిల్లీ లీటర్లు కలిపి ఎకరం పైరుపై పిచికారీ చేయాలి. లేదా ట్రైసైక్రోజోల్ ప్లస్ మ్యాంకో జెబ్ ఎకరానికి 500 గ్రాముల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆకులు మాడిపోయిన తరువాత పిచికారీ చేస్తే ప్రయోజనం ఉండదు. అగ్గితెగులు గుణాలు, లక్షణాలు కనిపించిన వెంటనే నివారణ చర్యలు చేపడితే వరి పంట దిగుబడి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అంతే కాకుండా యూరియా ఎక్కువగా చల్లవద్దని నీరు ఎక్కువగా పెట్టవద్దని ఈ జాగ్రత్తలు పాటిస్తే రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారు.

# విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్న ఆహారపు స్టాక్ నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కెజిబివిలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న ఆహారం వివరాలు, వాటి నాణ్యత తదితర అంశాలపై కలెక్టర్ నేరుగా విద్యార్థినీలతో మాట్లాడారు. కెజిబివి పాఠశాల కిచెన్ పరిసరాలను, మధ్యాహ్నం అందించే భోజనాన్ని పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో ఉదయం అందించే టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు, సాయంత్రం స్నాక్స్ నాణ్యత ప్రమాణాలు ఎలా ఉంటాయని విద్యార్థినీలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతేగాకుండా మండల ప్రత్యేకాధికారులు మండల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్, గురుకుల, మోడల్, కెజిబివి విద్యా సంస్థలను తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మండల ప్రత్యేకాదికారులు తమ తనిఖీలలో ఆహార నాణ్యత, తాగునీరు నాణ్యత తదితర అంశాలు నిశితంగా పరిశీలించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని గమనించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, సర్పంచ్ తూటి రజిత రఫీ, వైస్ఎంపిపి సుదాటి రవీందర్ రావు, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ బైరి వేణు మాదవ్ తదితరులున్నారు.

# హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలి

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం వేములవాడ మండలం చీర్లవంచ ఆర్అండ్ఆర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. సబ్ సెంటర్‌వారీగా గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో సంస్థాగత డెలివరీలు, క్షయ వ్యాధి బాధితుల గుర్తింపు, తదితర అంశాలను ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏఎన్ఎంలు వారి ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలని, ప్రసవాలన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా హైరిస్క్ కేసులకు అధిక ప్రాధాన్యతనిచ్చి, బాధిత గర్భిణీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు జిల్లా ఆసుపత్రికి దగ్గరుండి తీసుకురావాలని సూచించారు. రక్తహీనత లోపాన్ని నివారించేందుకు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకునేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చికిత్స, మందులు అందించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలోని రిజిష్టర్లను, మెడికల్ స్టోర్ రూమ్, లాబోరేటరీ, లేబర్ రూమ్, డిస్పెన్సరీ, వార్డులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న మెడిసిన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా మెడిసిన్ తక్కువ స్టాక్ ఉంటే ఇండెంట్ పెట్టాలని ఫార్మసిస్ట్‌ను ఆదేశించారు.

**ఆరోగ్యం ఎలా ఉంది...? వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారా...?**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష ముగిసిన అనంతరం చీర్లవంచ ఆర్అండ్ ఆర్ కాలనీకి చెందిన ఎర్నాల సునీత అనే గర్భవతి ఇంటికి వెళ్లి స్వయంగా కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితిని, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ప్రస్తుతం మీ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది? వైద్య సిబ్బంది మీ యొక్క ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారా? ప్రస్తుతం ఏ ఆసుత్రిలో చూపించుకుంటున్నారు ? అంగన్వాడీ కేంద్రం ద్వారా కోడిగుడ్లు సక్రమంగా అందిస్తున్నారా అనే వివరాలను సునీతను అడిగి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని, అత్యాధునిక సౌకర్యాలు, వసతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వైద్య సిబ్బంది ఇచ్చే ఐరన్ ట్యాబ్లెట్లు వేసుకోవాలని, అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు పౌష్టికాహారం అందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్‌వోలు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ, డిడిఎంకార్తీక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న మాధవానంద స్వామి

మొదటి పేజీ తరువాయి...



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శుక్రవారం తొగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అద్దాల మండపంలో ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఆలయ ఏఈవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలకు సమ్మర్ బ్రేకులు..?

మొదటి పేజీ తరువాయి...



సమ్మర్‌లో ప్రతి థర్మల్ విద్యుత్ స్టేషన్ 95శాతం పవర్ లోడ్ ప్యాక్టర్ (పిఎల్ఎఫ్) స్థాయిలో నడుస్తవి. అంటే ప్రతి పవర్ స్టేషన్ వీలైనంత ఎక్కువ బొగ్గు నిల్వలు ఉంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మే, జూన్ నెలలో ఎన్నికలు నిర్వహించి బొగ్గు ఉత్పత్తి నష్ట పోతే సింగరేణి సంస్థ కంటే ఎక్కువ విద్యుత్ ఉత్పాదక సంస్థలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, సింగరేణి యాజమాన్యం రాష్ట్ర హైకోర్టు న్యాయస్థానంకు వివరించింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర హైకోర్టులో చర్చకు కూడా అంగీకరించారు. వరుస క్రమంలో 72వ అంశంగా ఉంది. ఈ విషయంలో హైకోర్టు ఏ విధమైన అభిప్రాయాలను వెల్లడిస్తారని సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూశారు.

**ఈ నెల 21వ తేదీ మంగళవారంకు వాయిదా:** ఇది ఇలా ఉండగా, శుక్రవారం జరిగిన కోర్టు చర్చలు మంగళవారంకు వాయిదా పడ్డట్లు తెలిసింది. మంగళవారం కూడా ప్రాధాన్యతనిచ్చి చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు.

**మరిన్ని సందేహాలు..?**

ఈ ఎన్నికల విషయంలో ఎన్నికల ప్రక్రియ మే నెల నుంచి ప్రారంభించినా కూడా సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలకు చెందిన కలెక్టర్లు కూడా సమ్మతి చెప్పాల్సి ఉంటుంది. అలాగే ఆరు జిల్లాల పోలీసు అధికారులు శాంతి భద్రతల సమస్యలు అదుపులో ఉంటాయని, విద్యా అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందిని కేటాయిస్తామని, అలాగే రెవెన్యూ అధికారులు కూడా ఎన్నికల సమయంలో వారి వారి సిబ్బంది కేటాయించడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ సమ్మతి ప్రకటించాల్సి ఉంటుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని సమయానుకూలంగా సింగరేణి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.



## స్పీడ్ పోస్టు ద్వారా శ్రీరామనవమి తలంబ్రాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణానికి సంబంధించిన తలంబ్రాలు ఇంటి వద్దకే స్పీడ్ పోస్ట్ ద్వారా అందించడానికి తపాలా శాఖ సన్నాహాలు చేసిందని తపాలా శాఖ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. అంత్రాలయ అర్చన కల్యాణ తలంబ్రాలు 450 రూపాయలని, ముత్యాల తలంబ్రాలు 150 రూపాయలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థుల నాల్గవ రోజు ప్రత్యేక శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థుల ప్రత్యేక శిబిరం నాల్గవ రోజు శుక్రవారం కొనసాగింది. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకంలో గ్రామంలో అక్షరాస్యత, సామాజిక స్థితి గతులపైన సర్వే నిర్వహించారు. క్యాంప్‌లో కో ఆర్డినేటర్ సమ్మద్ అధ్యక్షతన మూడవ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ ఆలోచనలతో ఆవిష్కరణలు సాధ్యమని, సామాజిక సేవతోనే మూఢ నమ్మకాలు నిర్మూలించవచ్చని అన్నారు.దయ్యాలు, భూతాలు, మంత్రాలు బూటకమని, సైన్స్‌ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని, విద్యార్థి దశలోనే సేవా దృక్పథం పెంపొందించుకొని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విబూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచరిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు.

## సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలి

- ప్రత్యేక హోమం నిర్వహించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది, ఆయన దేశానికి సేవలందించాలన్న సంకల్పం నెరవేరాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. నిష్ణాతులైన వేద పండితుల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా గోదావరిఖనిలోని ఆయన స్వగృహంలో ఈ హోమం జరిగింది. కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని, అలాగే వారికి రాజకీయంగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోయి, మనశ్శాంతి కలగాలని కోరుతూ ఈ హోమాన్ని నిర్వహించామని కోలేటి దామోదర్ తెలిపారు.

## మొదటి విడత లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.




డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు విషయంలో మొదటి విడత లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో మొదటి విడతగా 2016లో డ్రాలో ఎంపిక చేసిన 160 కుటుంబాలకు అన్యాయం చేసే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 2016లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి పూనుకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ పరిధిలో ఇంత వరకు పూర్తి చేయకుండా 2016లో డ్రా తీసి 160 మంది కుటుంబాలను ఎంపిక చేసి వారికి చందమామలో తాబేలును చూపిస్తూ కాలయాపన చేశారని విమర్శించారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం చేయకపోవడం వల్లే మొదటి విడతలబ్ధిదారుల లిస్ట్ రద్దు అని అధికారులు దాట వేయడం సరైంది కాదని అన్నారు. 2016లో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం డ్రాలో ఎంపికైన లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే వారితో కలిసి పలు ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గోషిక మోహన్, తాళ్లపల్లి మల్లయ్య, టి.రమేష్ కుమార్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, చిలుముల రాజయ్య, సిరిసిల్ల మల్లేష్, రాంచందర్ తదితరులున్నారు.

## డబుల్ ఇళ్ల ఎంపికలో నిజమైన అర్హులకు అన్యాయం

- బిజెపి నేత గొట్టె ముక్కుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ నేతల కనుచూపుల్లో డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులు జరిగాయని బిజెపి నేత గొట్టె ముక్కుల సురేష్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలందరికీ గూడులేని వారికి సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో భారత ప్రధాని నరేంద్రమోడీ 2014లో తెలంగాణ రెండు లక్షల ఇండ్లను కేటాయించి ఇంటికి రూ.3లక్షల చొప్పున మంజూరు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీనేటి వరకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్క ఇంటిని కట్టిన పాపాన పోలేదని మండిపడ్డారు. పెద్దపల్లి పరిధిలో 2079 దరఖాస్తులకు గాను 1050 మందిని ఎంపిక చేసిన అధికారులు కేవలం 484 మందికి టోకెన్లుకేటాయించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మిగితా లబ్ధిదారులకు కూడా ఇండ్లను వెంటనే కేటాయించేలా ప్రణాళికలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, ఇష్టారాజ్యంగా వ్యవహరించి, అనర్హులకు కూడా జాబితాలో చోటు కల్పించి, ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే అవమానించారని ధ్వజమెత్తారు. 2016లో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని పట్టాలు పంపిణీ చేసిన వారికి అన్యాయం చేశారని పేర్కొన్న ఆయన, వారికే సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలను చూస్తూ ఊరుకోబోమని బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సురేష్ రెడ్డి హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కటుకూరి సత్యనారాయణ, మోర మనోహర్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి కరుణాకర్, ఫయాజ్, మోసంపల్లి శ్రీధర్, కందుకూరి ప్రమోద్ రావు, గజ్జెల శ్రీనివాస్, ఐద తిరుపతి, భాస్కర్ రెడ్డి, రవి తేజ, ప్రశాంత్ తదితరులున్నారు.

## సిఎస్ఆర్ నిధులతో అంగన్‌వాడీ కేంద్రంకు సోలార్ ప్లేట్లు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ 2 కేంద్రానికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సహకారంతో సోలార్ ప్లేట్లు మంజూరు అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం వాటిని అంగన్‌వాడీ కేంద్రం పైభాగంలో ఏర్పాటు చేసి, కేంద్రంలో విద్యుత్ పునరుద్ధరించారు. కాగా అంగన్‌వాడీ కేంద్రంలో ఎదురవుతున్న విద్యుత్ సమస్యను దృష్టిలో పెట్టుకొని సోలార్ ద్వారా విద్యుత్ అందించేందుకు సహకారం అందించిన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఖమ్మంపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## అన్ని దానాల కన్న రక్తదానం ఎంతో గొప్పది

- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అన్ని దానాల కన్న రక్తదానం ఎంతో గొప్పదని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. శుక్రవారం సెక్టార్ 3 డిస్పెన్సరీలో ఎంవిటిసి ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి యువ ఉద్యోగులచే రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల రక్తదాతలకు ఎలాంటి ప్రమాదం ఉండదని, రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలను కాపాడటం జరుగుతుందని తెలిపారు. కాగా రక్తదాన శిబిరంలో 39మంది యువ ఉద్యోగులు 39 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ వారికి అందించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్, సెక్టార్ 3 డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంవిటిసి ఆర్జీ 2 ఏరియా మేనేజర్ శ్రీరంగారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.రమణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, సెక్టార్ 3 డిస్పెన్సరీ పారా మెడికల్ సిబ్బంది తదితరులున్నారు.

## సమస్యలపై జిఎంకు అధికారుల సంఘం వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని అధికారులు ఎదురొ్కంటున్న సమస్యలపై జిఎం కల్వల నారాయణకు సిఎంఒఎఐ అధికారుల సంఘం తరుపున శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిఎంతో వారు సమస్యలపై చర్చించారు. గతంలో ప్రతిపాదించిన నూతన క్వార్టర్స్ నిర్మాణం, ఆర్‌సిఓఎ క్లబ్‌లో ఏసి సౌకర్యం, జిఎం రూం ఏర్పాటు, పవర్ హౌస్, శారదానగర్ కాలనీలో యోగా, మెడిటేషన్ హాల్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని కాలనీలలో దొంగల బెడద కారణంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అన్ని కాలనీల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, పవర్ హౌస్ కాలనీలో పాడైన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు నిర్మించాలని, తదితర సమస్యలపై ఈ వినతి ద్వారా విన్నవించారు. ఈ నెల చివరన పదవీ విరమణ పొందనున్న జిఎం కల్వల నారాయణకు సిఎంఒఎఐ అధికారుల సంఘం తరుపున వారు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, సెక్రటరీ డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మధుకుమార్, జాయింట్ సెక్రటరీ మహ్మద్‌అలీ, ట్రెజరర్ శ్రావణ్, ఎస్ఓటుజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, పర్సనల్ మేనేజర్ సలీం, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

# పేపర్ లీక్ ఘటనపై సీబీఐతో విచారణ చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త

టీఎస్‌పీఎస్సీ పేపర్‌లీక్ ఘటనపై సీబీఐతో విచారణ చేపట్టాలని, పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు నియామకాల కోసం కోట్లాడి సాధించుకున్న తెలంగాన రాష్ట్ర ప్రజల లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరకుండా అడ్డం పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాజకీయంగా శాశ్వ సమాధి చేయాల్సి అవసరం ఉందన్నారు. పేపర్ లీక్ ఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా సీయం కేసీఆర్, మంత్రులు గానీ స్పందించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనను గాలికి వదిలి తన బిడ్డను లిక్కర్ స్కాం నుండి బయటపడేసే పనుల్లో బిజీగా ఉన్నారన్నారు. పేపర్ లీక్ ఘనటపై నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్ పీఎస్సీ చైర్మెన్, కమిటీ సభ్యులతో సహా సీయం కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ బోయినిపల్లి సత్యంరావు, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ నసీర్, చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14నుండి ఇంటింటికి సీపీఐ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14నుండి "బీజేపీ హటావో- దేశ్ బచావో" అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్తున్నామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలో సి.ప్రభాకర్ భవన్‌లో జగిత్యాల జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలను ఎండగడుతామన్నారు. కేసీఆర్ అసెంబీల్లో ప్రకటించినట్లుగా 13.5లక్షల మందికి 14లక్షల ఎకరాలపోడు భూములకు పట్టా ఇవ్వాలని డిమండ్ చేశారు. పేద ప్రజలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు రేషన్ కార్డులు, దళిత బందు, భూ సమస్యలు, పెన్షన్ వంటి సమస ్యలు పరిష్కరించాలన్నారు. మోడీకి అనుకూలంగా లేని వారిని ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులతో దాడులకు పాల్పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో పాదయాత్రలు, సైకిల్ జాతలు, బస్సు యాత్రలాంటి ఉద్యమాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, సీపీఐ



నాయకులు చెన్న విశ్వనాథం, సుతారిరాములు, ముక్రం, హన్మంత్, శంకర్, ఉస్మాన్, దేవదాస్, భూమేశ్వర్, గణేష్, మహేష్, సమీర్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మార్పు మొదలైంది

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిదర్శనం**

**రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు.**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో మార్పు మొదలైందని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అందుకు నిదర్శనమే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి విజయం సాధించాడమేనని బిజెపి నాయకులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎవిఎన్ రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా భారతీయ



జనతాపార్టీ శుక్రవారం స్థానిక తాహశీల్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి పెద్ద ఎత్తున విజయోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో టిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టినా ఉపాధ్యాయులు బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు., ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె గించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. కాబట్టి ఒకే శుభ సూచకం భారతీయ జనతా పార్టీకి అలాగే 2023 డిసెంబర్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల కంటే ముందు జరిగే చివరి ఎన్నికలు ఇవే, సెమీఫైనల్లో భావిస్తూ కెసిఆర్ ప్రభుత్వం బిజెపి అభ్యర్థిని ఓడించడానికి చేయలని ప్రయ త్నాలు అంటూ లేవు. 317 జీవోను తీసుకొచ్చి ప్రభుత్వం టీచర్లను రోడ్డుమీదికి తెచ్చారని అందుకు టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పారన్నారు. ఈ సందర్భంగా డా. భోగ శ్రావణి మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో నిరంకుశ నిరంతత్వ దాస్తికమైనటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడే మొదలైయ్యాయి. ఈ కార్య క్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్, భూమి రమణ, రాగిల్ల సత్యనారాయణ, రైతు నాయకులు పన్నాల తిరుపతి, కొక్కు గంగాధర్, నలువాల తిరుపతి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ లే-అవుట్ల హద్దురాళ్ల తొలగింపు

కోరుట్ల, ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ ఆదేశాల మేరకు పట్టణంలో అనాధికార లే-అవుట్లను టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఆధ్వర్యంలో టీపీఎస్ సిబ్బంది స్థానిక కల్లూర్‌రోడ్, అయిలాపూర్‌రోడ్, జగిత్యాల రోడ్, మెట్‌పల్లిరోడ్, ఆదర్శనగర్ హాజిపు, నద్దినాలా ఏరియాల్లో సర్వే నెంబర్లు 326, 327, 940, 941, 458, 451, 453, 1284, 1463, 782, 783, 790లలో సుమారు 15ఏకరాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన అనధికార లే-అవుట్‌ల యందు గల ప్లాట్ల యొక్క హద్దురాళ్లను తొలగించారు. అక్రమ లే-అవుట్ ప్లాట్లు కొన్న, అమ్మినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, అనుమతులు ఇవ్వబడవని, మున్సిపల్ నుండి అట్టి ఏరియాల్లో అభివృద్ధి పనులు చేయబడవన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు పొలం సమ్మయ్య, కీర్తి శేషులు నర్సమ్మల కుమార్తె లావణ్య విష్ణువర్ధన్ వివాహం శుక్రవారం జరిగింది. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ దంపతులు ఆ నిరుపేద యువతి వివాహానికి 5116 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.




# ఆకట్టుకున్న వీడ్కోలు వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో గురువారం రాత్రి 10వ తరగతి విద్యార్థులు 9వ తరగతి విద్యార్థులు ఒఏర్పాటు చేసిన వీడ్కోలు వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్, ఎస్సై సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమైందని, ఈ దశలోనే సరైన లక్ష్యాన్ని ఎన్నుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు వారి పిల్లలపై ఎన్నో ఆశాలు, కలలు కంటూ ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారని, వారి కలలు నెరవేర్చేలాగా పిల్లలందు మంచిగా చదివి భవిష్యత్ లక్ష్యాన్ని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ఎంఏ. హాది, కరస్పాండెంట్ ఎంఎ బారీ, ప్రిన్సిపాల్ సెలీనాబారీ, ఎంఈఓ గంగుల నరేశం, పీఆర్టీయం కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్, గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. మొయిజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త





పట్టణంలోని మోటర్ వైండింగ్ వర్క్స్, మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షునిగా వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా బైరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పొలాస మనోజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా మామిడా రవి, కోశాధికారిగా ఎక్కల్‌దేవి రమేష్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తన నియమానికి సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాయాత్రకు మహిళ సంఘ మహిళలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

స్వచ్ఛోత్సవ్-2023లో భాగమైన స్వచ్ఛతాయాత్రకు గానూ పట్టణంలోని డీఆర్‌సీసీని సమర్థవంతగా నిర్వహిస్తూ పొడి వనరుల సేకరణలో తనవంతు బాధ్యతగా చక్కగా నిర్వహిస్తున్న రోజా మహిళా సంఘానికి చెందిన శనిగారపు భాగ్య జిల్లా నుండి ఏకైక మహిళగా ఎంపికైంది. స్వచ్ఛతాయాత్రకు ఎంపికైన మహిళలతో మెప్మా ఎండి సత్యనారాయణ అభినందించి కేరళా రాష్ట్రానికి పంపించారు.

# మెటుపల్లి వార్త

## గంగాధర నూతన ఎస్సైగా అభిలాష్

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండల నూతన ఎస్సైగా అభిలాష్‌ను నియమిస్తూ కరీంనగర్ పోలీస్ కమీషనర్ ద్వారా ఉత్తర్వులను జారీ చేశారు. గంగాధర మండలం పోలీస్‌స్టేషన్‌లోపనిచేస్తున్న ఎస్సై రాజు రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలిపై వెళ్లనున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. కాగా గంగాధర మండలానికి బదిలీపై వస్తున్న అభిలాష్ బోయినిపల్లి మండల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

## పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జిరిపించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజిపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించి చైర్మెన్‌నువెంటనే బాద్యతల నుండి తొలగించాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేషవేణి వేణు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేసి మాట్లాడారు. విద్యార్థులు నిరుద్యోగులు వేలకు వేలు ఫీజులు కట్టి శిక్షణ పొంది పరీక్ష రాస్తే పేపర్ లీక్ ఆవ్వడంతో వారు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మునిగంటి రాజు, ఉపాధ్యాక్షులు మునిగంటి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శులు పిట్టల శ్రీనివాస్, జాప కుమార్, కార్యకర్తలు అజయ్, రాజు, సాగర్, రంజిత్, కళ్యాణ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలి

### -మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ వాహానాలకు ప్రజలు చెత్తను తడి,పొడిగా వేర్వేరుగా చేసి అందించాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి పారిశుధ్య పనులను, కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించారు. ఈమేరకు కమీషనర్ మాట్లాడుతూ మురికి కాలువలను ఎప్పటికప్పుడు పూడిక తీయాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. అలాగే రోడ్లపై, డ్రైనేజి కాలువలలో చెత్తను పారవేయరాదని తెలిపారు. హోటల్ యాజమానులు, దుకాణదారులు గాని ప్లాస్టిక్ కవర్లను వాడరాదని తోపుడు బండ్లు గాని, టిఫిన్ సెంటర్లు గాని, అరటి పండ్ల బండ్లు గాని రోడ్లపై, డ్రైనేజి కాలువలలో చెత్తను పారవేస్తే జరిమానా విధించబడునని తెలిపారు. ప్రజలందరి సహకారంతో మెట్‌పల్లి పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తయారు చేయడానికి కృషి చేస్తానన్నారు. అలాగే కంటి వెలుగు కేంద్రాలకు ప్రజలు రావడానికి అవగాహన చేసి వచ్చేలా చేయలాని ఆర్‌పిలకు, వార్డు ఆఫీసర్లకు కోరారు. హరితహారంలో భాగంగా వెంపేట్‌రోడ్‌లో నాటిని మొక్కలకు నీరు పట్టే పనులను పరిశీలించారు. ప్రతిరోజు మొక్కలకు నీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్, ముజిబ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవారి భూములను లాక్కోవడం దుర్మార్గం

### -సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



పేదవారికి ఇచ్చిన భూములను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో లాక్కోవడం దుర్మార్గమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇచ్చిన భూములలో గురుకుల పాఠశాల ఏర్పాటు, గోదాంల నిర్మాణం, విత్తనాల ఫ్యాక్టరీల ఏర్పాటు అంటూ అమాయక పేద రైతుల నుంచి భూములను కక్షపూరితంగా లాక్కొని నేడు రసాయనాల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామనడం దుర్మార్గమైన చర్య అని ఇట్టి విషయాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మెట్లచిట్టాపూర్ గ్రామంలోనే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఇచ్చిన పే వారి భూములను ఇక్కడే కాకుండా పేద వారి భూములను దుర్మార్గపు ఆలోచనతో లాక్కొవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభు త్వాన్ని చాలా సార్లు ప్రశ్నించడం జరిగిందన్నారు. నైజాం పాలనలో పేద వారి పక్షాన సిపిఐ పార్టీ నిలబడి దున్నే వాడికి భూమి అనే నినాదంతో ప్రజలకు పంచి పెట్టడం జరిగిందన్నారు. కానీ గ్రామంలోని 345 సర్వే నెంబర్‌లోని 300 ఎకరాల భూమిని ప్రభుత్వం అన్యాయంగా లాక్కొవడాని ౖ ఖండించి పేదవారి పక్షాన మా పార్టీ నిలబడి భూమి కొల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా వేరే చోట ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగాల కోసం పేద ప్రజలు, నిరుద్యోగులు ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తూ పరీక్షలకు సన్నద్ధం అవుతుంటే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ లీక్ అయిందన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా లక్షలాది మందిపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిసినా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన బోర్డు తీరు సిగ్గుచేటని విమర్శించారు. పేపర్ లీకేజ్ వెనుక ఎవరున్నారో తెలుసుకోవడానికి హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బోర్డు చైర్మెన్, కార్యదర్శిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్, హుస్సేన్, చిన్న విశ్వనాథం, రాయశంకర్, నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్షర హై స్కూల్ విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రధానం

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట అక్షర హైస్కూల్ విద్యా ర్థులు శుక్రవారం హైద్రా బాద్‌లో జపాన్ కరాటే అసోసియేషన్ చైర్మెన్ సిని హిరో సుమన్ చేతుల మీదుగా బెల్ట్ టెస్ట్ డిప్లోమా ఆవార్డులను అందు కున్నారు. ఈ టెస్టులో అక్షర హైస్కూల్ ముగ్గురు విద్యార్థులు గ్రేడింగ్‌లో ఎంపికైన ప్రణీతకు బ్లూ బెల్ట్, గౌతమి శ్రీమాన్ తేజకు యెల్లో బెల్ట్‌లు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మిణుకుల మునిందర్, చీఫ్ ఎక్స మినర్ గ్రాండ్ మాస్టర్ రాపోలు సుదర్శన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్ నర్సింహచారి, కరీంనగర్ జిల్లా కియో సెక్రటరీ బి. ఐలయ్య, సీనియర్ మాస్టర్ సుంకే రాజులు పాల్గొన్నారు.

## గుండంపల్లిలో పిడుగుపాటుకు ఇల్లు ధ్వంసం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని గుండంపలి ్ల గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో సంకోజి రాజేంధర్ ఇంటిపై గురు వారం రాత్రి పిడుగుపడి ఇల్లు ధ్వంసం అయింది. కాగా పిడుగు పాటుకు ఇల్లు స్లాబ్ పగిలిపోగా ఇంట్లో సామాగ్రి, వైర్లు ధ్వంసమై తీవ్ర ఆస్థి నష్టం వాటిల్లింది. తీవ్ర ఆస్థి నష్టం వాటిల్లడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా శ్రీకాంత్‌గౌడ్


జగిత్యాల,ప్రభాతవార్త :



జాతీయ బిసి సంక్షేమ సంఘం,తెలంగాణ రాష్ట్ర ఉపా ధ్యాక్షుడిగా జగిత్యా లకి చెందిన డా.తోడేటి శ్రీకాం త్‌గౌడ్ (ప్రొఫెసర్) ను జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీని వాస్‌గౌడ్ నియ మించారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లా డుతూ బిసిల అభివృద్ధికి నావంతు కృషి ఉంటుందని నా నియామకానికి సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవ్‌రామ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి శంకర్, తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ప్రమాదబీమా

రామడుగు ప్రభాతవార్త:



బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ సమయంలో ఏలాంటి ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటామని చొప్పదండి ఎమ్మెల్యేసుంకే రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని దేశారాజుపల్లి గ్రామానికి చెందిన ఊరడి సుదర్శన్ గత కొన్ని రోజుల క్రితం కరెంటు షాక్‌తో చనిపోగా బిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం వల్ల పార్టీ నుండి వచ్చే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమాచెక్కును బార్య ఉరడి లక్ష్మి ఇంటికి వెళ్లి శుక్రవారం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి,పార్టీ మండల అద్యక్షులు గంట్లజితేందర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు వంచ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయంపై సంబురాలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఉమ్మడి హైదరాబాద్ మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి ఎవిఎన్ రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని పాతబస్టాండ్‌లో జాతీయ రహదారిపై బిజెపి పట్టణాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు శుక్రవారం బాణ సంచా పేల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ కెసిఆర్ పతనం మేధావులతో మొదలయ్యిందని రాబోయే రోజుల్లో కెసిఆర్‌కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక గంగాధర్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, యాదగిరి బాబు, శ్రీరామ్ శివ, బిజెవైఎం నాయకులు ఆర్మూర్ రంజిత్, ఇల్లెందుల కృష్ణమాచారి, కొయ్యల లక్ష్మణ్, బొడ్ల ఆనంద్, తోకల సత్యనారాయణ, రమేష్‌యాదవ్, కలికోట శ్రీకాంత్, రాజ్‌కుమార్, సుంకె ఆశోక్, ఎదులాపురం కుమార్, శ్రీనివాస్, క్రాంతి కుమార్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మంత్రి కొప్పుల భూమిపూజ

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలోని ముచ్చెనుగుట్టపై నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్‌ల కుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి ఆలయానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెద్దమ్మ గుడి నిర్మాణానికి నా చేతుల మీదుగా భూమిపూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వెల్గటూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ టిషాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,జడ్పిటిసి బి.సుధారాణి,ఎంఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,స్థానిక సర్పంచ్ కొమురయ్య,ఎంపిటిసి సప్ప జ్యోతిరాజు,పోనుగోటి రంగారావు,కుమ్మరి వెంకటేష్,ఆలయ చైర్మన్ నైనాల అజయ్,గ్రామ శాఖ అధ్యక్షుడు భోగే రాజయ్య,మాచర్ల రాజేందర్,అల్లునురి సత్యం,గౌరు తిరుపతి,కల్లు నారాయణ,అన్నంనేని వెంకటేశ్వర్‌రావు,తరాల చంద్రయ్య,పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రామచంద్రంగౌడ్,బి.రామస్వామి,కొప్పుల సురేష్,పెద్దూరి భరత్,బోడకుంటి రమేష్,బాలసాని రవి,కుల సంఘ నాయకులు పిట్టల వీరేశం,పిట్టల శ్రీనివాస్,పిట్టల సంతోష్,పిట్టల పోచయ్య,పురుషోత్తం,పిట్టల శారదా తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలి

ధర్మపురి,ప్రభాతవార్త :



చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు అరికల్ల దేవయ్య అన్నారు. ధర్మపురి మండలం బుర్‌దేశ్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని రిజిస్టర్‌లతో పాటు పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల్లోపు ఉన్న పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా లభించే సౌకర్యాలను పిల్లలకు చేరేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ జిల్లా అధికారి హరి, ఇంచార్జి సిడిపివో కుసుమ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పేదలకు సేవ చేస్తున్న సర్పంచ్ కుమారుడు

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండల పరిదిలోని నాగిరెడ్డిపూర్ గ్రామ సర్పంచ్ పంజాల లక్ష్మి కుమారుడు పంజాల ఆంజనేయులు గ్రామంలో మరణించిన కుటుంబాలకు సేవ చేస్తున్నాడు. మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందిజేస్తున్నాడు. భారతమ్మ తల్లి బోగసాలామ్మ మరణించగా వారి కుటుంబానికి శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని అందించాడు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గల్ఫ్ వలసల అవగాహన, డిమాండ్ల పోస్టర్ విడుదల

### కష్టమొస్తే హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయాలి

### ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గల్ఫ్ కార్మికుల కాలం ఎవరికైనా కష్టం వస్తే ఎక్కింది నెంబర్లకు ఫోన్ చేయాలనీ,ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు పేర్కొన్నారు. తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్రపన్నీరు శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో గల్ఫ్ వలసల అవగాహన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేంద్రపన్నీరు మాట్లాడుతూ సమగ్ర ఎన్నారై,మైగ్రేషన్ పాలసీలో భాగంగా తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల రక్షణ,సంక్షేమం కొరకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నరేంద్ర పన్నీరు విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటా యించాలని, రేషన్ కార్డుల నుండి,ఓటర్ లిస్ట్ నుండి గల్ఫ్‌కు వెళ్లిన వలస కార్మికుల పేర్లు తొలగించవద్దని ఆయన కోరారు. హైదరాబాద్‌లో సౌదీ ఆరేబియా, యూఏఈ,కువైట్ దేశాల కాన్సు లేట్‌లు (రాయబార కార్యాలయాలు) ఏర్పాటు అయ్యేలా కేంద్రప్రభుత్వం చొరవ తీసుకోవాలని నరేంద్ర కోరారు. ప్రవాస భారతీయ భీమా యోజన అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద భీమా పథకంలో సహజ మరణంను కూడా చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విదేశాల నుండి వాపస్ వచ్చిన వారు జీవితంలో స్థిరపడటానికి పునరావాసం, పునరేకీకరణ కొరకు ప్రత్యేక పథకాల రూపకల్పన చేయాలని,జైళ్లలో మగ్గుతున్న ప్రవాసులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) ఇవ్వాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందుల్లో ఉన్న కార్మికులు సహాయం కోసం,సలహా కోసం ఢిల్లీలోని ప్రవాసి భారతీయ సహాయత కేంద్రం వారి ల్యాండ్ లైన్ నెంబర్లు 911140 503090, 911126885021,కాల్ చేయాలని నరేంద్ర సూచించారు. ఇండియాలో ఉన్న కుటుంబ సభ్యులు కాల్ చేయవలసిన ఉన్న కుటుంబ సభ్యులు కాల్ చేయవలసిన టోల్‌ఫ్రీ నెంబర్ 1800113090 హైదరా బాద్‌లోని క్షేత్రీయ ప్రవాసి సహాయత కేంద్రం 914027772557 నెంబర్లకు కాల్ చేయాలి. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ పన్నీరు నరేంద్ర బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్య నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి,భూమి రమణ, మధన్‌మోహన్, రాగిల్ల సత్య నారా యణ, తిరుపతిరెడ్డి,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నక్క జీవన్, బీర్‌పూర్ మండల ఓబిసి మోర్చ అధ్యక్షులు బసవ రాజుల సంతోష్, చందుర్తి మండల బిజెపి ఉపా ధ్యాక్షుడు వంకా యల కార్తీక్,కొడిమ్యాల మండలం ఐటీ కన్వీనర్, చందుర్తి మండల బిజెవైఎం అధ్యక్షుడు అంబల శ్రీకాంత్,బిజెపి కార్యకర్తల పిట్ల రాజన్న,వివిఎస్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని

### అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్

జగిత్యాల,ప్రభాతవార్త :




జగిత్యాల బీట్ బజార్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి మామిడాల రామ్‌చరణ్ మార్చి 12వ తేదిన ఓకినోవా స్కూల్ ఆఫ్ కరాటే మార్షల్ ఆర్ట్స్ వేములవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో జగిత్యాల నుంచి పాల్గొని గెలుపొందిన సందర్భంగా శుక్రవారం రోజున కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి రవీంధర్‌రెడ్డి విద్యార్థి రామ్‌చరణ్‌ను అభినందించి ఇంక మరెన్నో ఉన్నత స్థాయి కరాటే పోటీలలో పాల్గొని గెలుపొందాలని అన్నారు.

## ఆడబిడ్డలకు అండగా తెలంగాణ సర్కార్

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ సర్కార్ ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ ప్రజా సంక్షేమానికి అహర్నిషలు కృషి చేస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకే రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కులను 67 మంది లబ్ధిదారులకు పంపిణి చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాకముందు ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులు అప్పు చేయాల్సిన పరిస్థితి ఉండేదని నేడు కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మితో తల్లిదండ్రులకు అప్పులబాదలు తీరాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాదూరి శ్రీనివాస్, గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, మహేశుని మల్లేశం, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరి మహేష్, చీకట్ల లచ్చయ్య, నెరుమట్ల మల్లేశం, ఆకుల సురేష్, కొత్తూరి నరేష్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన

కొడిమ్యాల,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్‌రావుపేట గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు,డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిమ్మత్‌రావుపేట సర్పంచ్ కృష్ణరావు,తిమ్మయ్యపల్లి సర్పంచ్ రాధగౌతంరెడ్డి ప్రోగ్రాం అధికారులు ప్రవీన్‌కుమార్,సంగీత తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### -వైఎస్ఆర్‌టిపి నియోజక వర్గ ఇంచార్జీ సత్యరాజ్‌వర్మ

చొప్పదండి ప్రభాతవార్త:



పేపర్ లీకేజికి బాద్యత టిఎస్‌పిఎస్‌సి వహించాలని డిమాండ్ చేస్తూ వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వెఎస్ఆర్‌టిపి నియోజక వర్గ ఇంచార్జీ తడగొండ సత్యరాజ్‌వర్మ అన్నారు. పేపర్ లీకేజి వల్ల ఎందరో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యగా చైర్మెన్ పాలకవర్గ సభ్యులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. నిరుద్యోగులతో రాష్ట్రప్రభుత్వం చాలగటమాడుతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చర్యలు చెపడుతామని హెచ్చరించారు.

## టిఎస్‌పిఎస్‌సి చైర్మెన్‌ను బర్తరఫ్ చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:

పేపర్ లీకేజికి కారణమైన టిఎస్‌పిఎస్‌సి చైర్మెన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు చొప్పదండిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్రప్రభుత్వం చలగాటమాడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి స్పందించి చైర్మెన్‌ను బర్తరఫ్ చేయాలని బాద్యులైన వారిపై కేసులు నమోదు చేసి సిట్టింగ్ జడ్జీతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి గెలుపు సంబరాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి అభ్యర్ధి గెలుపుపై పట్టణ బిజేపి అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. శుక్రవారం హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ టీచర్స్ ఎన్నికల్లో భారతీయ జనత పార్టీ ఎబిఎన్ రెడ్డి గెలుపు సందర్భంగా పట్టణ బిజేపి అధ్వర్యంలో విజయెత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చిచారు. ఈ కార్యక్రమంలో పార్లమేంట్ జూయంట్ కన్వీనర్ రవీందర్, ఊరుగోండ రాజు, సదానందం, రమేష్, వంగ అనిల్, రామృష్ణ, విష్ణు, కమాలకర్, శ్రీనివాస్, నరేష్, బాలాజి, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా..... మహిళ దుర్మరణం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మిల్లర్ ట్రాక్టర్ బోల్తాపడి మహిళ దుర్మరణం చెందిన ఘటన మండలంలోని పోలంపల్లి శివారులో శుక్రవారం ఉదయం జరిగింది. పోలంపల్లికి చెందిన ఉప్పారపు రేణుక(40) మిల్లర్ ట్రాక్టర్ మీద వెళ్తూ స్లాబ్‌లు పోసే కూలీ పనులు చేస్తుంది. ఉదయం 6.30 గంటలకు 12 మందితో కలిసి నాగసముద్రాలు గ్రామంలో స్లాప్ పోయనికి మిల్లర్ యంత్రంతో కలిసి బయలుదేరారు. నల్లగొండ – పోలంపల్లి మధ్యలో కోళ్ళ ఫారాల దగ్గర చేరుకునే సరికి ఎదురుగా లారీ వచ్చింది. దానిని తప్పించే క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి పక్కన ఉన్న పొలాల్లో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో రేణుకకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. 11 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రేణుకకు భర్త రాజయ్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఇవ్వాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:

గురువారం సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షం కారణంగా జమ్మికుంట మండలంలోని అనేక గ్రామాలలో రైతుల మొక్కజొన్న వరి పంటలు దెబ్బతిన్నాయని కాంగ్రెస్ నాయకుడు రాజేశ్వర్ రావు అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్ రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ హయంలో పంట నష్టం జరిగిన సందర్భాల్లో రైతులకు పరిహారం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆదుకున్నదని రాజేశ్వర్ రావు గుర్తు చేశారు. వెంటనే సిఎం స్పందించాలని, అధికారుల ద్వారా పంట నష్టం అంచనాలు వేసి చేతులు దులుపుకోకుండా, రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో రైతులను కలుపుకుని కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## మూడవ రోజు ఇంటర్ పరీక్షలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మూడవ రోజు కమాన్‌ఫూర్ మండలంలో ఇంటర్ పరీక్షలు కొనసాగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల కమాన్‌పూర్‌లో జరిగిన మొదటి సంవత్సరం ఇంగ్లీ పరీక్షకు మొత్తం 72 మంది విద్యార్థులకు గాను 67 మంది విద్యార్థులు హాజరయ్యారు. 5గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని కమాన్‌పూర్ తహశీల్దార్ బి.దత్తు ప్రసాద్ రావు సందర్శించారు. పరీక్ష నిర్వహణ ప్రశాంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు.

## ప్రశ్న పత్రాల లీకేజిపై న్యాయ విచారణ జరుపాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాష్ట్రంలో పరీక్ష పత్రాల లీకేజిల పై స్వతంత్ర సంస్ధచేత న్యాయ విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం అర్ఎస్ ప్రవీణ్ అరెస్టును నిరసిస్తూ జిల్లా బహుజన్ పార్టీ అధ్వర్యంలో రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభత్వ పాలన అవినీతి కేంద్రీకృతమైన సాగుతుందని అన్నారు. నిరుద్యోగ యువత అర్ఎస్ ప్రవిణ్ వెంట కదలాలని పిలుపు నిచ్చారు. అవినీతి నిర్ములన జరగాలంటే అర్ఎస్ పేదలంత సంఘటితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజబాబు, లింగంపెల్లి మధుకర్, మహేందర్, భాను, అంజయ్య, అంకని భాను, దోబ్బల ప్రవిణ్ , లక్ష్మిరాజం తదితరలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల అందరికి సుమారు 210 మందికి హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు గంగిశెట్టి జగదీశ్వర్ పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేశారు. విద్యార్థులు అందమైన రాతలో ఈ ప్యాడ్స్ ఉపయోగపడతాయని, పేదవారి చదువు విషయంలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బాలుర పాఠశాలలో, కెజిబివి, కోరపల్లి ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో తాను స్వయంగా వచ్చి అందజేయడం జరిగింది. ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు ధన్యవాదములు తెలిపారు.

## మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు కృషి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు తెలిపారు. శుక్రవారం కమాన్‌పూర్‌లోని ఎఎంసి కార్యాయంలో నూతన పాలక వర్గ తొలి సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ దాసరి రాజలింగు అధ్యక్షతన ఎఎంసి కార్యదర్శి సురేందర్ నిర్వహించారు. కమాన్‌పూర్ మార్కెట్ కమిటీలో 5కోట్ల 35లక్షల నిధులు నిల్వ ఉన్నాయని, ఈ నిధులతో మార్కెట్ యార్డ్, గోదాంల నిర్మాణానికి ప్రభుత్వ అనుమతితో వాడుకోవచ్చని అన్నారు. అయితే కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని, చుట్టూ పక్కల గ్రామాల్లో మార్కెట్ యార్డ్‌కు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వ అనుమతులు తీసుకొని జడ్పి చైర్మన్ సహకారంతో మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు పూనుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎఎంసి చైర్మన్ దాసరి




## 100శాతం ఇంటి పన్ను వసులు అయిన వార్డు కౌన్సిలర్లకు సన్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని 1,14,20,32 వార్డులలో 100 శాతం ఇంటి పన్ను పూర్తి చేసిన వార్డు కౌన్సిలర్‌లను మున్సిపల్ కార్యలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పోచవేణి సత్య, అడ్డగట్ల మాదవి, ఆడెపు సౌజన్య, సయ్యద్ సిమా బేగం, వార్డు బిల్ కలెక్టర్‌లు, వార్డు అధికారులను సన్మానించారు. అన్ని వార్డుల కన్న ముందే పన్నులు వసులు చేసి అందరి కౌన్సిలర్లకు అదర్శంగా నిలించారని అభినందించారు. అన్ని వార్డులలో ఇంటి పన్ను వసుల చేసి పట్టణ అభివృద్ధికి అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పెంపునకు ఆచారాలు తోడ్పాటు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ఆధ్యాత్మిక పెంపునకు ఆచారాలు తోడ్పడుతాయని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి భూ లక్ష్మి సహిత బొడ్రాయి ప్రతిష్టాపన, పోచమ్మ కొలుపు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ అనేక పరిస్థితుల కారణంగా విడిపోయిన బంధుత్వాలు మళ్లీ కలిసేలా పురాతణ ఆచారాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎక్కడెక్కడో ఉండే ఆ ఊరి వాళ్లు ఒక్క చోటకి చేరుతారని అన్నారు.

## గోదావరిఖని వన్‌టౌన్ సిఐగా ప్రమోద్ రావు బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని వన్‌టౌన్ నూతన సిఐగా ప్రమోద్ రావు బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన గంగాధర రమేష్‌బాబు బదిలీ కాగా, ఆయన స్థానంలో మందమర్రి నుంచి బదిలీపై ప్రమోద్ రావు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలపైన పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# కార్మికన్న ఎన్నికలు ఊహల్లోనే

**- గడువుకు ఫీల్ దాఖలు చేసిన సింగరేణి జూలై వరకు ఆగాల్సిందే..?**



**రామగిరి, మార్చి17, ప్రభాతవార్త:** దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి ఇందులో ఇప్పట్టికే ఆరుసార్లు గుర్తింపుకు కార్మిక సంఘం ఎన్నికలు అటు గెలిచిన గుర్తింపు సంఘంతో పాటు, వివిధ కార్మిక సంఘాల, ఆర్ఎల్సీ, సంస్థ సమన్వయంతో కాలపరిమితి ముగియగానే జరిగాయి. ఈవిధంగానే ప్రసుత్తం ఏడోసారి కూడా జరుగాల్సి ఉండేది. అయితే ప్రపంచంను వనికించిన కరోనా, వివిధ కారణాలతో ఏడోసారి ఎన్నికలు ఏడు సంవత్సరాలు దగ్గర పడుతున్న ఎన్నికల నిర్వహణ దిశగా అడుగులు పడటం లేదు. దీంతో వివిధ కార్మిక సంఘాలు ఆర్ఎల్సీ ముందర కార్మిక సంఘాల నాయకుల సమావేశాలు, సంస్థకు నాయకుల విన్నపలు, నిరసనలు, ధర్నాలు గత రెండు సంవత్సరాలుగా జరుగుతునే ఉన్నాయి. కానీ ఎన్నికలపై స్పష్టమైన ప్రకటనకు సింగరేణి ముందుకు రావడం లేదు. ఇదంతా ఓ ఎతైతే ఏకంగా హైకోర్టును కూడా కార్మిక సంఘం ఆశ్రయించడం కోసమేరువు. ఈక్రమంలో హైకోర్టు కూడా మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని తీర్పునిచ్చింది. అయినప్పటికీ కార్మికన్నల ఎన్నికల వైపు సంస్థ ఒక్క అడుగు కూడ వేయలేదు అనేది స్వయంగా కార్మికలోకం, వివిధ సంఘాల నాయకులు 13వరకు ఆరోపణలు. ఈక్రమంలోనైనా సింగరేణి సంస్థ నుంచి మాత్రం స్పష్టమైన ప్రకటన వెలువడలేదు. అంతే కాదు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తదనంతరం 45రోజుల్లోగా ఎన్నికల పక్రియ



పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ఇవేం జరుగకముందే కేవలం హైదరాబాద్‌లో ఆర్ఎల్సీ కార్యయలంలో 13న ముందర సమావేశంతోనే కార్మికన్నల గుర్తింపు ఎన్నికలకు కదలికలు, నగారా, అడుగులు, కార్మికుల్లో జోరుగా ఆదిగో..ఇదిగో..ఎన్నికలు జరుగుతాయనే ఊహగానాలతో ప్రచారం జోరుగా అందుకుంది. దీంతో కార్మికుల్లో గత కొద్దిరోజులుగా అయోమయం నెలకొంటుంది. అయితే ఈక్రమంలో విశ్వసనీయంగా తెలిసిన సమాచారం ఏంటంటే సింగరేణి సంస్థలో గుర్తింపు ఎన్నికల నిర్వహణకు సంస్థ కూడా సిద్దంగా ఉన్నట్టు తెలుస్తోంది. కానీ సంస్థకు మే, ఏప్రిల్, జూన్ మూడు నెలలు అతి ముఖ్యమైనవని ఈనెలల్లో వచ్చే బొగ్గు కీలకమని, ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తే సంస్థ అభివృద్ధికి అదే విధంగా కార్మికుల సంక్షేమంకు అతి ముఖ్యమని వీటిని పరిగణలోకి తీసుకోని ఎన్నికల నిర్వహణను జూలైలో నిర్వహించడంకు ఆర్ఎల్సీకి సూచనలు చేయాలని సింగరేణి యాజమాన్యం హైకోర్టులో ఫిల్‌ను దాఖలు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే ప్రసుత్తం తక్షణమే ఎన్నికలు నిర్వహిస్తే సంస్థ ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం వెనుక బడుతుందని, అదే విధంగా లాభాల సమయంలో ఉత్పత్తిలేమితో నష్టపోవాల్సి వస్తుందని దీంతో కార్మికులు, సంస్థ నష్ట పోతుందని సంస్థ అభిప్రాయంను దృష్టిలో ఉంచుకొనే ఆర్ఎల్సీకి జూలైలో ఎన్నికల నిర్వహణకే సూచనలు మంగళవారంలోపు రానున్నట్లు విశ్వనీయనీయ సమాచారం. దీంతో జూలై వరకు సింగరేణిలో కార్మికన్న గుర్తింపు ఎన్నికలుండవని కేవలం సంస్థ, కార్మికుల అభివృద్ధికి లక్ష్యం చేరుకోవడంకు ఉత్పత్తే ఉంటుందని సంస్థలోని అధికార వర్గాల్లోంచి విశ్వనీయనీయంగా వినిపిస్తుంది.

# బిఆర్ఎస్‌కు తిరుగు లేదు... కేసీఆర్‌కు ఎదురు లేదు



**- తెలంగాణలో ప్రతి గడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు**
**- రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలి**
**- ప్రతిపక్షాలు పార్టీ ఎదుగుదల తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు**
**- కార్యకర్తల సమన్వయం కోసమే ఆత్మీయ సమ్మేళనం**
**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రతి గడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దేశంలోనే తెలంగాణ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రతిపక్షాలు మన ఎదుగుదల తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను సమన్వయం కోసమే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద రావు, జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని అనేక సంక్షేమ పథకాలను సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని, ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు వివరించాలని, ప్రతిపక్షాలు మన ఎదుగుదల తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

**బిఆర్ఎస్‌కు తిరుగు లేదు... కెసిఆర్‌కు ఎదురులేదు**

**రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రస్ట్రక్చర్ చైర్మన్ పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్**

బిఆర్ఎస్ తిరుగులేదు... కెసిఆర్‌కు ఎదురులేదని రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రస్ట్రక్చర్ చైర్మన్ పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా



సమన్వయ సన్నాహక సమావేశంలో ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఒక కుటుంబం అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు వివరించాలని, రేపటి నుంచి 26వ తేదీ వరకు గ్రామ గ్రామ సమీక్షలు పెట్టి చర్చించాలని అన్నారు. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, ఇది గమనించిన ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎక్కడికక్కడ వాటిని తిప్పకొడుతూ జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు.

**60ఏళ్లలో చేయని అభివృద్ధి పనులు...**
**9ఏళ్లలో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కింది**
**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

60ఏళ్లలో సీమాంధ్రులు చేయని అభివృద్ధి పనులు... 9ఏళ్లలో సిఎం కెసిఆర్ చేసి చూపారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గులాబీ జెండాను ఎగురవేయడమే ప్రధాన ఏజెండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గులాబీ సైనికులు బిఆర్ఎస్ పార్టీకి గుండె బలమని, గులాబీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుతుంది సిఎం కెసిఆర్ అని అన్నారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, నాయకులు ఈద శంకర్ రెడ్డి, మూల విజయారెడి డతదితరులున్నారు.




## అంజన్న సన్నిధిలో దేవాదాయ శాఖ కమీషనర్

# అనిల్ కుమార్ పూజలు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శుక్రవారం దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్ శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు.

**జయంతి ఏర్పాట్లపై పరిశీలన :** కాగా వచ్చే నెలలో చిన్న హనుమాన్ జయంతి ఉన్నందున ఆలయంలో ఏర్పాట్లపై కమీషనర్ అనిల్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అంతేకాకుండా ఇటీవల ఆలయంలో జరిగిన చోరీ ఘటనపై కూడా ఆయన అధికారులను వివరాలు తెలుసుకున్నారు. ఆయనతో పాటు జగిత్యాల జిల్లా ఎస్పి భాస్కర్, డిఎస్పి ప్రకాష్, మల్యాల సిఐ రమణమూర్తి పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల నడ్డి విరిచిన అకాల వర్షం



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షం కారణంగా మండలంలో మొక్కజొన్న పంట వేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత మూడు నెలల నుండి పంటను కంటికి రెప్పలా కాపాడుతూ పీసు వేసి కంకి పెట్టే టైంలో కురిసిన అకాల వర్షం తమ నడ్డి విరిచినంత పని చేసిందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత క్షేత్రస్థాయిలో పర్యటించి వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలో సుమారు 5300 ఎకరాలలో మొక్కజొన్న పంటలను వేయగా 1215 ఎకరాల్లోని పంట పాక్షికంగా దెబ్బతిన్నట్లు గుర్తించడం జరిగిందని, మిగతా పంటలకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్ తిరుపతి, సిహెచ్ రాకేష్, మౌనిక, రైతు సమన్వయ సమితి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థితికి ఎదిగేందుకు దళిత బంధు ఉపకరిస్తుంది

మొదటిపేజి తరువాయి...

**- నాడు కూలీలు... నేడు యజమానులు - కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** దళితులను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, వారు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టిందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీ బృందం సభ్యులు శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను కలిశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళిత బంధు పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందానికి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ దళిత బంధు పథకాన్ని 16 ఆగస్టు 2021న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ఈ పథకం కింద హుజురాబాద్ నియోజకవర్గంలోని 18 వేల 21 మంది లబ్ధిదారులకు వివిధ యూనిట్లు నెలకొల్పేందుకు నేరుగా వారి ఖాతాల్లో 9.90 లక్షల రూపాయలు, 10 వేల రూపాయలు దళిత రక్షణ నిధి కింద జమ చేయడం జరగిందన్నారు. ఈ నిధులతో లబ్ధిదారులు వివిధ రకాలైన యూనిట్లు హార్వెస్టర్లు, ట్రాక్సీలు, ట్రాక్టర్లు, డిసిఎం వ్యాన్లు, ప్రొక్లైన్, మినీ గూడ్స్ వెహికల్స్, కార్లు, మెడికల్ షాప్, ఫెర్టిలైజర్ షాప్, సూపర్ మార్కెట్, డెయిరీ, పేపర్ ప్లేట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఐరన్ బెడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు నెలకొల్పి వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారన్నారు. ఒకప్పుడు కూలీలుగా, డ్రైవర్లుగా పని చేసిన వారు నేడు యజమానులయ్యారన్నారు. దళితులు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగేందుకు దళిత బంధు పథకం ఉపకరిస్తుందన్నారు. ఈ సమావేశంలో సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీ డైరెక్టర్ ఇ.రేవత్, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాట్పల్ టొప్పో, సెస్ అధికారులు ప్రదీప్ కాంబ్లే, డాక్టర్ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ పోర్న్ వీడియోలు చూస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలానికి చెందిన ముస్కేం గణేష్ అనే వ్యక్తి దుబాయ్ దేశంలో పాకిస్తాన్ దేశానికి చెందిన ఓ వ్యక్తితో పరిచయం అవ్వగా ఆ పరిచయం ద్వారా ఇద్దరూ అప్పుడప్పుడూ మొబైల్ ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూడడం అలవాటు చేసుకొని తెలిసిన వారికి అట్టి పోర్న వీడియోలు ఫార్వర్డ్ చేసేవారు. ఈ క్రమంలో జూన్ 11, 2022 న 5.18 నిమిషాలకు సుఖ్ ఫోన్ నుండి గణేష్ మొబైల్‌కు వాట్సాప్ ద్వారా వీడియోలు రాగా వాటిని చూసి అందులో చిన్న పిల్లలకు సంబంధించిన పోర్న వీడియోలను ఓపెన్ చేయగా, గణేష్ హైదరాబాద్ నుండి లక్ష్మీపూర్ వస్తుండగా ప్రయాణ సమయంలో అతనికి తెలిసిన వ్యక్తికి అట్టి చిన్న పిల్లల పోర్న వీడియోలు పంపాడు. ఇట్టి విషయంపై అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం శుక్రవారం రిమాండ్‌కై కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోర్న వీడియో తీసినా, డౌన్‌లోడ్ చేసినా, షేర్ చేసినా ఫార్వార్డ్ చేసినా చట్ట ప్రకారం శిక్షార్హమైన నేరమని ఇట్టి వ్యక్తులపై సైబర్ పోలీసుల వారి నిఘా నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇట్టి నేరాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు.



# స్పీడ్ పోస్టు ద్వారా భద్రాద్రి తలంబ్రాలు ఇంటింటికి

### - పెద్దపల్లి డివిజన్ పోస్టల్ ఎస్పీ ప్రభాకర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణానికి సంబంధించిన తలంబ్రాలు ఇంటి వద్దకే స్పీడ్ పోస్టు ద్వారా అందించడానికి తపాలా శాఖ సన్నాహాలు చేసిందని ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వసునూరి ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సీతారాముల కల్యాణానికి సంబంధించిన అంత్రాలయ అర్చన కల్యాణ తలంబ్రాలు 450 రూపాయలని, ముత్యాల తలంబ్రాలు 150 రూపాయలని తెలిపారు. పెద్దపల్లి డివిజన్ వ్యాప్తంగా ఉన్న అన్ని పోస్టాఫీసులలో బుక్ చేసుకోవచ్చని, భద్రాద్రి వెల్లలేని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 28లోగా బుక్ చేసుకోవాలని పోస్టర్ ఎస్పీ చెప్పారు.



# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

**శంకరపట్నం, ప్రభాత వార్త:** మండలంలోని కేశవపట్నం గ్రామంలో గల పాఠశాలలను శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సుజయ్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ, తెలంగాణ మోడల్ పాఠశాలలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి సుజయ్ మాట్లాడుతూ.... పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, న్యాయ సేవా అధికార సంస్థ, చైల్డ్ లైన్ 1098 నంబర్ కి సమాచారం అందివాలని అన్నారు. పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని వంట గదిని తనిఖీలు చేశారు. పాఠశాలల శౌచాలయాలను త్వరితగతిన మరమ్మత్తు చేయించాలని, ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులకు అందవలసిన పుస్తాకాలను త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తనుకు మహేష్, ఆశాడపు శ్రీనివాస్, కేజీబివి ఎస్ ఓ జ్యోతి, సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్

### - చౌకబారు మాటలు, ఆరోపణలు, విమర్శలు మానండి ఖబడ్దార్



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కోట్లాది తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అనువైన సంక్షేమ పథకాల్ని అందిస్తు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌ను ప్రజలు మరవలేరని చిగురుమామిడి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మీద ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న చౌకబారు మాటలు, అర్థంలేని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్, అవసరం అనుకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఇచ్చే కళ్ళ అద్దాలు పెట్టుకొని హుస్నాబాద్ నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందుతున్నదో చూడండి, మీకే కనబడుతుంది. ఎన్నో ఏండ్ల నుండి ఇబ్బందులు పడుతున్న ఉల్లంపల్లి, ముదిమాణిక్యం గ్రామాలకు కోట్లాది రూపాయలతో రోడ్లు మంజూరి తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యేది కాదా, గాగిరెడ్డిపల్లి రోడ్డు మరామ్మత్తు చేసింది ఎమ్మెల్యే కాదా, గ్రామాల్లో కనిపిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, పంచాయితీ కార్యాలయాల నిర్మాణాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, మన ఊరు మన బడి ద్వారా పాఠశాలల అభివృద్ధి, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు, ధాన్య కొనుగోలు కేంద్రాలు, రైతులకు రైతు బంధు, రైతు భీమ, పేదింటి కుటుంబంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ ఇలా చెప్పుకుంటూ పోతే వందలాది పథకాలు, అభివృద్ధి పనులను చూసి ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రాన్ని పొగుడుతున్న అంశాన్ని చూసి ఈర్ష్య పడుతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులారా ఖబడ్దార్, రాబోవు ఎన్నికల్లో మళ్ళీ తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు మరోసారి తప్పకుండా అవకాశం ఇస్తారని అని అన్నారు. ఇట్టి విలేకరుల సమావేశంలో చిగురుమామిడి గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరంమతం శివప్రసాద్, నాయకులు కొమ్ముకొమురయ్య, తోడేటి శ్రీనివాస్, శ్యామకూర సంపత్ రెడ్డి, బుర్ర తిరుపతి, ముక్కెర సదానందం, బెజ్జంకి రాంబాబు, కరివేద మహేందర్‌రెడ్డి, పోతరవేని శ్రీనివాస్, పన్యాల భూపతిరెడ్డి, అందె పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల నియామాకం పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

### - బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసేవిధంగా నియామకాల పేరుతో నోటిఫికేషన్లను వేసిందని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంథనిలో రాంరెడ్డి కాంప్లెక్సులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు ఎంతో కష్టపడి ఆర్థికంగా ఇబ్బందులు పడి శిక్షణపొంది గ్రూప్ పరీక్షలు రాస్తే ప్రభుత్వం పరీక్ష పత్రాలను లీకులు చేస్తూ సొమ్ముచేసుకుని నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. గ్రూపు పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీపై ప్రభుత్వం జుడిషియల్ ఎంక్వేరీ వేయాలని అదేవిధంగా టీఎస్‌పిఎస్‌సీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్షల నోటిపికేషన్ల కోసం ఏండ్ల తరబడి వేచిచూసిన నిరుద్యోగులు వారి కలలను నిజంచేసుకోవటానికి అహర్నిశలు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే ప్రభుత్వం ప్రశ్నపత్రాలను లీకుచేసి వారి జీవితాలతో ఆడుకుంటుందన్నారు. దీనిపైన ప్రభుత్వం చిత్తశుద్ధితో నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి బుద్దిచెప్పేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థి ఎవిఎన్‌రెడ్డి ఘనవిజయం సాధించటం ఎంతో సంతోషకరమన్నారు. ఈ ఎన్నిక ద్వార ప్రజాస్వామ్యం నిలబడిందన్నారు. ప్రభుత్వం కోట్లు ఖర్చుచేసిన ఉపాధ్యాయులు సరైన తీర్పు ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కొండపాక సత్యప్రకాశ్, ఎడ్ల సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

# వకీలుపల్లి గనిలో స్ట్రాటా బంకర్‌ను ప్రారంభించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో నూతనంగా నిర్మించిన స్ట్రాటా బంకర్‌ను జిఎం ఎ.మనోహర్ శుక్రవారం ప్రారంభించారు. వకీలుపల్లి భూగర్భ గనిలో 4వ సీమ్‌లో నూతనంగా నిర్మించిన స్ట్రాటా బంకర్ వల్ల బొగ్గు ఉత్పత్తిలో రవాణా మార్గంలో బ్రేక్ డౌన్ ఉన్నప్పుడు 3వ సీమ్ నుంచి ఉత్పత్తి అయిన బొగ్గును నిలవ చేసుకొని వీలు కలుగుతుందని, గని నిర్ణేశించిన లక్ష్యాన్ని సాధించడానికి ఇది దోహద పడుతుందని, అదేవిధంగా రోజుకు లక్ష రూపాయల చొప్పున విద్యుత్ ఆదా అవుతుందని జిఎం అన్నారు. కార్యక్రమంలో ఆఫీషియేటింగ్‌ప్రాజెక్ట్ అధికారి బి.రవీందర్, గని మెనేజర్ రవి కిరణ్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సర్వే అధికారి రహీమత్ అలీ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, గని రక్షణాధికారి రాంకుమార్, గని పిట్ సెక్రటరీ మల్లికార్జున్, సంక్షేమాధికారి ఒంకారి బాబు, పిట్ ఇంజనీర్ జలపతి తదితరులున్నారు.



# టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీలో జగిత్యాలకు లింక్

### - ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ప్రమేయం - ఎ-2 గా కేసు నమోదు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించగా ఈ పేపర్ లీకేజీ వ్యవహారంలో జగిత్యాల జిల్లాకు సంబంధం ఉన్నదని తెలియడంతో జిల్లా వాసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.ఈ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఎ-2 గా జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాజశేఖర్‌రెడ్డి పేరు ఉండడంతో జిల్లా వాసులతో పాటు తాటిపల్లి గ్రామస్తులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.గత కొంత కాలంగా రాజశేఖర్‌రెడ్డి టిఎస్‌పిఎస్సీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నాడు.పేపర్ లీకేజీలో రాజశేఖర్‌రెడ్డి భాగస్వామ్యం ఉందని పోలీసుల విచారణలో తేలగా,ఈ లీకేజి వ్యవహారంలో రాజశేఖర్‌రెడ్డితో పాటు,పాస్‌వర్డు సేకరించి ప్రవీణ్‌కు ఇచ్చాడని పోలీసుల విచారణలో తేలింది.గతంలో రాజశేఖర్‌రెడ్డి సింగాపూర్,ఇరాక్‌లో సిస్టమ్ సెక్యూరిటీగా సంబంధిత సబ్జెక్టులో ట్రేనింగ్ అయ్యాడు.అక్కడ కొద్దిరోజులు ఉద్యోగం చేసినట్లు సమాచారం.రాజశేఖర్‌రెడ్డి తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలు వెళ్లి తాటిపల్లిలో నివాసం ఉంటున్నారు.రాజశేఖర్‌రెడ్డి వివాహం అయిన తర్వాత హైదరాబాద్‌లో ఔట్ సోర్సింగ్ జాబ్ టిఎస్‌పిఎస్సీలో పొంది ఉద్యోగం చేస్తున్నాడు.సుమారు 8 ఏండ్లుగా టిఎస్‌పిఎస్సీలో ఉద్యోగం చేస్తుండగా,ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు లేవు.పేపర్ లీకేజీలో రాజశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు కావడం జిల్లాలో సంచలనం సృష్టించింది.రాజశేఖర్‌రెడ్డి తాటిపల్లి గ్రామంలో ఉన్నప్పుడు,గల్ఫ్ దేశాలలో ఉద్యోగం చేసిన ప్రాంతంలో ఎవరితో కలిసిన కానీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయలేదని, స్వార్థంతో జీవించే వ్యక్తి కాదని పలువురు పేర్కొంటున్నారు. ఈ కేసులో ఎ-1 గా ప్రవీణ్,ఎ-2 గా రాజశేఖర్‌రెడ్డి ఉండడం పేపర్ లీకేజీ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు చేస్తే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, రాజశేఖర్‌రెడ్డి ప్రమేయం ఎంతవరకు ఉందో తెలిసే అవకాశం ఉంది.

# గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కెజీ టూ పిజి మిషన్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పెద్దపల్లి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు రామగుండంలో 5వ తరగతిలో 2022-23 విద్యా సంవత్సరంలో అర్హులైన విద్యార్థుల నుంచి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 వరకు తేదీని పొడగించినట్లు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీకి విఠల్‌రెడ్డి మరణం తీరని లోటు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బతి విఠల్‌రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పిసిసి మాజీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు, కాంగ్రెస్ నేతలతో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఉమేష్‌రావు మాట్లాడుతూ విఠల్‌రెడ్డి గ్రామ సర్పంచ్‌గా వేములవాడ దేవస్థానం డైరెక్టర్‌గా రెండుసార్లు, ప్యాక్స్ చైర్మన్‌గా పదవులు చేపట్టి 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. విఠల్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం బాధాకరమని అన్నారు. అనంతరం విఠల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఉమేష్‌రావు, కాంగ్రెస్ నేతలు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారివెంట జిల్లా నాయకులు ఆసరి బాలరాజు యాదవ్, ఎదుమల భూపాల్‌రెడ్డి, బాలుసాని ఉమేష్‌గౌడ్, ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శెట్టి నరసింహులు, రాజు, కిషన్‌రెడ్డి, నర్రా బాల్‌రెడ్డి, ఎండీ సలీంఖాన్, ఎండీ అబీబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.



# టిఎస్‌పిఎస్‌సిని వెంటనే ప్రక్షాళన చేయాలి



**వేములవాడ, ప్రభాతవార్త :** ఎన్నో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్ల పేపర్ లీకేజీతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినటువంటి టిఎస్‌పిఎస్‌సి లీకేజీ నిందితులైన ప్రవీణ్ మరియు రాజశేఖర్‌రెడ్డిపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు నిరుద్యోగుల పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్లు సంవత్సరాలుగా ప్రిపరేషన్ చేస్తూ భార్యా పిల్లలకు దూరంగా ఉంటూ ఆర్థికలేమితో చదువుతున్న నిజాయితీ గల నిరుద్యోగులకు టిఎస్‌పిఎస్‌సి నిర్వాకం చాలా ఆక్షేపనీయ మన్నారు. 11 సంవత్సరాలుగా ఎదురుచూసిన తెలంగాణలోనే మొదటి గ్రూప్ 1 పరీక్ష అభాసుపాలై నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. దీనికి కారణమైన నిందితులను వెంటనే శిక్షించాలని, టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేసి లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాల మల్లేశం, నీలి భూమేష్, బుడిగ మహేష్, నరేష్, గజవాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధిగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తున్న గ్రామస్తులు

**- గ్రామంలో నాగలిని పాతి పూజలు...**

**- గ్రామంలో రాళ్లవర్షం పడదంటూ గ్రామస్తుల నమ్మకం**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** అనాధిగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తున్నారు ఆ గ్రామస్తులు. రాళ్ల వర్షాలు పడకుండా ఉండేందుకు ప్రతియేటా తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో నాగలిని పట్టుకొని చింత గింజలు చల్లుతూ పూజలు చేసి నాగలిని పాతడం వీరి సంప్రదాయం. దీనివల్ల గ్రామంలో ఎటువంటి కీడు, వడగండ్ల రాళ్ల వర్షం కురువదని, పంటలు బాగా పండుతాయని గ్రామస్తుల అపారమైన నమ్మకం. ఈ కార్యక్రమంలో గసప మదన్‌రెడ్డి, బుస్స లింగం, ప్రతాప్‌రెడ్డి, బలరాంగౌడ్, ధర్మారెడ్డి నాగరాజు, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏనుగు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, యూత్ అధ్యక్షుడు కొడిగంటి శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కేసిరెడ్డి నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్‌నాయక్, లక్కాకుల రమేష్, నాయిని రాజేశం, సుమంత్ రాజిరెడ్డి, అంబటి రాములు, గొళ్ళెం నర్సింగ్, సింగారపు గంగారెడ్డి, ఆకుల గంగాధర్, గుగ్గిల్ల శ్రీనివాస్, ఏలేశ్వరం వెంకటేష్, మంచే రాకేష్, గడ్డం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని కస్బేకట్కూర్ గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణ వేడుకల్లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి తీర్థప్రసాదాలను స్వీకరించారు. వారివెంట స్థానిక సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, వెంకట్రావు, రాజేశ్వరరావు, అగ్గి రాములు, శ్రీనాథ్‌రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్యూల్స్‌పై అంగన్వాడీ ఉపాధ్యాయులకు శిక్షణ



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మర్రిగడ్డ రైతు వేదికలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు శుక్రవారం (మాడ్యుల్స్) నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బలహీనమైన నవజాత శివులను సంరక్షించుటకు వారికి అదనపు ఆహారం ఎలా అందించాలనే అంశంపై అవగాహన కల్పించారు. నవజాత శిశువులకు ఆరు నెలల పాటు కేవలం తల్లి పాలు అందించాలన్నారు. తర్వాత అదనపు ఆహారాన్ని అందించాలన్నారు. తక్కువ బరువున్న పిల్లలు గుర్తించి అదనపు పోషకాహారాన్ని అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 11, 12 మాడ్యుల్స్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు భూజ్యోతి, స్వాత పద్మ, మంజుల, ఆయేషా, విజయ, జ్యోతి, మంగాదేవి, బుర్ర రేణుక, రమ, రాధిక, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వరహిత సమాజమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం

**- ఎంపీపీ పడగల మానస**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** అంధత్వ రహిత సమాజమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకం కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను ఆమె కోరారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, స్థానిక సర్పంచ్ ముదారి పోచయ్య, ఎంపీటీసీ సిలివేరి ప్రసూన నర్సయ్య, డాక్టర్ స్నేహ, ఉపసర్పంచ్ గజ్జల శ్రీనివాస్, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల, మండల జాగృతి అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, వార్డు సభ్యులు బెంద్రం భాగ్యలక్ష్మి, బెంద్రం పవన్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీలోజిపల్లిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తులలో ఒకరి అరెస్ట్

**- రెండు తులాల బంగారు గొలుసు స్వాధీనం**

**- రూరల్ సీఐ భన్సీలాల్**



**వేములవాడ, ప్రభాతవార్త :** బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తులలో ఒకరిని అరెస్టు చేసి రెండు తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు వేములవాడ రూరల్ సీఐ భన్సీలాల్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం నీలోజిపల్లి గ్రామంలో సత్తయ్య అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న 11 తులాల బంగారు ఆభరణాలు, 6తులాల వెండి ఆభరణాలు 25 వేల నగదు దొంగిలించారని బాధితుడు ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా సీఐ భన్సీలాల్ తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. గురువారం మధ్యాహ్నా సమయంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతంలో దొంగతనానికి పాల్పడిన వారిలో కొండగట్టుకు చెందిన పసుపులేటి అశోక్‌ను పట్టుకొని విచారించగా, కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, చొప్పదండి, వెల్గటూర్, గొల్లపల్లి మరియు రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి పట్టుబడి జైలుకు వెళ్లిన సమయంలో జైల్లో పరిచయమైన మరో నేరస్తుడితో కలిసి నేరం చేసినట్లు తెలిపాడు. దీంతో అతని వద్ద నుండి రెండు తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీ నిమిత్తం కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు. మరో నేరస్తుడిని త్వరలో పట్టుకుంటామని సీఐ వెల్లడించారు. ఎండాకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు తమ విలువైన వస్తువులు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకరులో భద్రపరుచుకోవాలని, ఊరికి వెళ్లిన సమయంలో వస్తువులు ఇంట్లో ఉంచరాదని సూచించారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థికసాయం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండ పల్లి గ్రామానికి చెందిన దర్శనాల సత్తవ్వ అనే మహిళ క్యాన్సర్ వ్యాధి అనా రోగ్యంతో బాధపడుతుండగా ఇదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పొక్కిలి బాబు సహకారంతో సర్పంచ్ స్వాత విజయ జార్జ్, ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. సత్తవ్వ నిరుపేద కావడంతో వైద్యం చేయించుకునేందుకు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో విషయాన్ని బాబు సోషల్ మీడియాలో వైరల్ చేయగా స్పందించిన ఎన్నారై గ్రామ యువకులు ఆర్థికసాయం అందించారు. నిరుపేదకు ఆర్థికసాయం అందజేసిన వారిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల సుమన్, మ్యాకల నర్సయ్య, కటకం చంద్రయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి కార్పొరేట్ వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రంలో ఆర్థిక స్థోమతలేని పేదవారికి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉంటున్నాడని జడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం స్థానిక రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పలువురు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదవారికి ఒక వరలం లాంటిందన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన వారు ఆర్థికంగా చితికిపోతున్న సందర్భంలో వారికి సిఎంఆర్ఎఫ్ ద్వార ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయంలో ఈ పథకాలు ఉన్నను అవి పూర్తిస్థాయిలో పేదవారికి చేరలేదన్నారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఏ ఒక్కరికి కూడ లబ్ధిచేకూరలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడిన తరువాత ఎంతోమంది ఈ పథకం ద్వార లబ్ధిపొందారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంథని కి చెందిన సద్యనారాయణకు రూ.24చెక్కు, బానయ్యకు రూ.24వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్‌విండో చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, కౌన్సిలర్లు వికె రవి, నక్క నాగేంద్రశంకర్, సీపతి బానయ్య, బిఆర్ఎష్ పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనను ప్రభుత్వం చేపట్టకపోవడం సిగ్గుచేటు

మానకొండూర్, ప్రభాతవార్త :



దేశంలోనే అత్యధికంగా 60శాతం జనాభా ఉన్న బీసీ కుల గణనను కేంద్ర ప్రభుత్వం చేపట్టకపోవడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ హోటల్లో బీసీ సంక్షేమ అధ్యక్షుడు వీర్ల దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమాశేశానికి ముఖ్యఅతిథిగా రంగు సంపత్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బీహార్ ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కుల గణనను ప్రభుత్వం చేపట్టాలన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ బీసీ అయినప్పటికీ బీసీల అభివృద్ధి కోసం చేసింది ఏమి లేదన్నారు. ఇప్పటికీ ప్రభుత్వాలు ఎన్ని మారిన బీసీల బ్రతుకులు మారడం లేదని ఆరోపించారు. రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని అన్నారు. 60శాతం ఉన్న బీసీలకు గాను ఎనిమిది శాతం ఉన్న అగ్రకులాలు రాజ్యాధికారం ఎలా దక్కించుకుంటున్నారో బీసీలు ఆలోచన చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రతిపాదన ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించడం లేదని ఆరోపించారు. బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఏకతాటిపైకి వచ్చి ఉధ్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్యగౌడ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాకేష్, ఉపాధ్యక్షుడు తిరుపతి, మంజు శ్రీనివాస్‌గౌడ్, పోలవేణి సంపత్, భూమారాజు శ్రీనివాస్, బోయిని ప్రశాంత్, నడిబొట్టు రమేష్, మధు, తిరుపతి, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో లక్ష్మీ పూజలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శుక్రవారం లక్ష్మీవారం లక్ష్మీదేవి పూజతో పాటు, వివిధ వాహనాలకు ఆలయ పురోహితులు డింగరి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు, నరేంద్ర అయ్యగారు ఘనంగా పూజలు నిర్వహించారు. అనతి కాలంలోనే అనేక మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుని ఆ స్వామివారి కృపకు ప్రాతులై అనేక అభివృద్ధి ఫలాలను అందుకుంటున్నారని, ఇంకా మా జమ్మికుంట గ్రామం అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామని అధ్యక్షులు ఆకుల మహేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముదాం తిరుపతి, ఆకుల అశోక్, ముదాం మధు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నూతన పంచాయితీ భవన నిర్మాణంకు భూమి పూజ

రామగిరి, మార్చి17, ప్రభాతవార్త



మండలంలోని బుధవారంపేట్ గ్రామంలోని నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణంకు సర్పంచ్ దేవునూరి రజితతో కలిసి ఎంపిపి దేవక్క భూమి పూజను చేశారు. వివరాల్లోకి వేళ్ళితే మండంలలోని బుధవారంపేట్ గ్రామంలో నూతన పంచాయితీ భవన నిర్మాణంకు ఈసీఎస్ నుంచి నిధులు మంజూరైనవి. ఈక్రమంలో శుక్రవారం నిర్మాణంకు భూమి పూజను చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శారధ, ఉపసర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు శైలజా, స్వరూప, తదితర నాయకులు శ్రీనివాస్, కొమురయ్య, కుమార్, తదితరులున్నారు.

## అన్నదాతపై పగ పట్టిన ప్రకృతి

**- నేలవాలిన మొక్కజొన్న పంట**

**- లబోదిబోమంటున్న రైతన్నలు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



అన్నదాతపై ప్రకృతి పగ పట్టి విలయతాండవం చేయడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. గురువారం సాయంత్రం కురిసిన ఆకాల వర్షానికి మండలంలోని మొక్కజొన్న పంట నేల వాలడంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆకాల వర్షంతో జమ్మికుంట మండలంలోని ఐదు క్లస్టర్లు, 9 రెవెన్యూ గ్రామాల పరిధిలో సుమారు 326 మంది రైతులకు చెందిన 696 ఎకరాల మొక్కజొన్న పంట నేలపై పడిపోయిందని మండల వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఆదుకోవాలని చేతికి వచ్చిన పంట నేల వాడడంతో కర్షకులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఇంకా నాలుగు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నదనే సమాచారంతో రైతన్నలు ఇంకా ఎంత పంట నష్టపోవాల్సిన దురవస్థ ఎదురవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మల్యాల, ప్రభాత వార్త:

టిఎస్పీఎస్సీ లో జరిగిన అవకతవకలపై చైర్మన్ జనార్ధన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పట్ల శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో బిఎస్‌పి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. టిఎస్పీఎస్సీ లో జరిగిన ప్రశ్నాపత్రాల లీక్ అంశంపై చర్యలు తీసుకోవాలని, అమరణ దీక్ష చేస్తుంటే ప్రవీణ్ కుమార్ ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సిఎం పిరికితనానికి నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు నివాస్, అజయ్, ప్రసాద్, సుమంత్, నవీన్, ప్రశాంత్, రాజేష్, కుమార్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి గాయాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం భట్టుపల్లి గ్రామ శివారులోని ప్రధాన రహదారిపైన శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలైయ్యాయి. వివరాలు ఈవిధంగా ఉన్నాయి మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన రాపాక మదూకర్ (32) తన బార్య రాపాక సౌజన్య (28), బాబాయి కుమారుడు రాపాక యశ్వంత్ (10)తో కలసి భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామంలో శుభకార్యానికి వెలుతుండగా భట్టుపల్లి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనగా ద్విచక్రవాహానం ఎదురుగా వస్తున ్ లారీకింద పడిపోవటంతో రాపాక సౌజన్య అక్కడి కక్కడే మృతిచెందగా మధూకర్, యశ్వంత్‌లకు తీవ్రంగా గాయాలు కావటంతో వారిని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన వివరాలు తెలుసుకున్న మంథని ఎస్సై వెంకటేశ్వర్ సంఘటన స్తలానికి చేరుకుని దర్యప్తు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని పచ్చునూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముత్తునూరి పద్మవీరయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నెల్లి శంకర్‌ముదిరాజ్, పిట్టల శ్రీనివాస్, వీరయ్య, సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వం ౕస్వామి దేవాలయంలో శ్రీలక్ష్మీవెంక టేశ్వర ద్వారపాలక సుదర్శన ప్రతిష్ఠ సహిత అష్టోత్తర శత ఘట్టాభిషేక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ముందుగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జివి.రామకృష్ణారావుకు ఘన స్వాగతం పలికారు. ప్రముఖ వాస్తు జ్యోతిష్యులు, ఆగయశాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యే పూజలు చేపట్టి 108కళశాలతో అభిషేకం నిర్వహించారు. శనివారం కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొనలాని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీటీసీలు పిట్టల కవితమధు, ఉండింటి సులోచనశ్యామ్సన్, ఆలయకమిటీ చైర్మన్ వెంకటస్వామి, ఆలయకమిటీ సభ్యులు దండు కొమురయ్య, తాళ్లపల్లి పర్శరాములుగౌడ్, పుప్పాల భారతి, బీఆర్ఎస్ పార్టీ నాయకలు దండుబోయిన శేఖర్, పింటి సందీప్, కొమ్ము రవి, కొట్టె ప్రసాద్‌రావు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**చందుర్తి, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలను చందుర్తి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతో పాటు కట్టలింగంపేట గ్రామంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కట్టలింగంపేట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన గుడిపెల్లి తిరుపతి కుటుంబ సభ్యులకు 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 100 వికలాంగులకు బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు బస్సు పాస్‌లను అంజిబాబు అందజేశారు. చందుర్తి జూనియర్ కళాశాలలో 2 లక్షల విలువ గల డెస్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజిబాబు మాట్లాడుతూ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులు మనోహర్‌రెడ్డిపై ఉండి మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి మనోహర్, సుధాకర్, వట్టిమల్ల లక్ష్మణ్, పర్శరాములు, తొత్తల నాగరాజు, కట్ల రాకేష్, నవీన్, పవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొంతమంది సీనియర్ టిఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను అరెస్ట్ చేయాలి



**- ఏళ్ళ బాల్‌రెడ్డి**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్‌రెడ్డి రాష్ట్రంలో జరిగిన ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేసీఆర్ దిష్టిబొమ్మను తగలబెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే నిరుద్యోగుల బ్రతుకులు బాగుపడతాయని అనుకుంటే సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితి పెనంమీద నుండి పొయ్యిలో పడ్డట్లుగా తయారైందని ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే ప్రశ్నాపత్రం లీకేజీ అయిందని పరీక్షను రద్దు చేస్తున్నామని టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ ప్రకటన చేయడంతో ఎన్నో ఆశలు పెట్టుకొని పరీక్షలు రాసిన నిరుద్యోగుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యుడిని చేస్తూ టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఏళ్ళ బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇట్టి వ్యవహారంలో బిఆర్ఎస్ నాయకుల పాత్ర ఉందా లేదా అనే అంశంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, చీకోడు గ్రామశాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, నామాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు గన్నె భానురెడ్డి, ఆవునూర్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల నవీన్, పీఏసీఎస్ డైరెక్టర్ కొండల్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెల్ముల రాంరెడ్డి, మాదాసు అనిల్, వంగ మోహన్‌రెడ్డి, బీసీ సెల్ నాయకులు ఆగుల్ల రాజేశం, ఆరుట్ల మహేష్‌రెడ్డి, ఉచ్చిడి బాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల విజయ్‌రెడ్డి, సద్ది మధు, బండిపెల్లి నవీన్, కొట్టూరి నవీన్, మంగలి ప్రవీణ్, గుగ్గిల కళ్యాణ్, సల్కం మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## బడి టైంలో పిల్లలను కూలీలుగా మార్చిన హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ రూరల్ పరిధిలోని వట్టెంల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురువారం పాఠశాల కావలసినటువంటి సామాగ్రి కొరకు సిరిసిల్లలోని పాఠశాల నుంచి తీసుకెళ్లడం కోసం విద్యార్థులను కూలీలుగా మార్చి తీసుకెళ్లడం సరైన పద్ధతి కాదని వెంటనే వట్టెంల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండలో విద్యార్థులతో పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని దాదాపు 25 కిలోమీటర్ల ప్రయాణం చేసినప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని అన్నారు. విద్యార్థులు పాఠశాలకు చదువుకోవడానికి వస్తునారా లేక పనులు చేయడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సింది పోయి కార్మికులుగా మార్చి పనులు చేయించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, రాకేష్, హేమంత్, ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డి గెలుపు సంబరాలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏవిఎన్‌రెడ్డి గెలుపొందడంతో ముస్తాబాద్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనన్నారు. పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ మేధావులు అంతా ఏకమవుతున్నారని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు బిజెపి పార్టీ త్వరలోనే చరమగీతం పాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్‌రెడ్డి, మీస శంకర్, సత్యం, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎదునూరి గోపీకృష్ణ, కాసోడి రమేష్, బాధ నరేష్, వరి వెంకటేష్, కిట్టు, ప్రశాంత్, రాజంబాబు, ఉపేంద్ర, హరికృష్ణ, సత్యం, బాలాజీ, జీవన్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరటాకులో భోజనం...

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని గూడెం గ్రామంలో జరిగిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ



మహోత్సవానికి హాజరై ఉపసర్పంచ్ శాడ శ్రీనివాస్ ఇంటికి అతిథులుగా వచ్చిన మండల నాయకులకు, అతిథులకు అరటాకులో భోజనం వడ్డించి శ్రీనివాస్ అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. అరటాకులో భోజనాన్ని వరుసగా కూర్చోబెట్టి వడ్డించాలనే ఆలోచన ఎందుకు వచ్చిందని శ్రీనివాస్‌ను అడుగగా ఈరోజుల్లో బంధాలు, అనుబంధాలు, సాంప్రదాయాలు, అన్ని కనుమరుగు అవుతున్నవని ఏదైనా కార్యం చేసుకుంటే వచ్చిన అతిథి భోజనం చేశాడా లేడా అని చూసుకునే పరిస్థితి బఫ్ సిస్టం భోజనంలో ఉండదని ఇలా వరుసగా కూర్చోబెట్టి అరటాకులో భోజనం దగ్గరుండి వడ్డిస్తే ఎవరు కార్యక్రమానికి హాజరయ్యారు ఎవరు భోజనం చేశారో తెలుస్తుంది ముఖ్యంగా ప్రేమగా ఆప్యాయంగా పలుకరిస్తూ వడ్డిస్తూ ఉంటే తినేవారు తృప్తిగా తింటారు పలకరిస్తూ భోజనం వడ్డించడం వల్ల బంధాలు అనుబంధాలు ప్రేమానురాగాలు బంధువుల మధ్య స్నేహితుల మధ్య అతిథుల మధ్య సంబంధాన్ని మరింత పెనవేసుకునే విధంగా అవకాశం ఉంటుంది కావున ఈ అరటాకు భోజనాన్ని ఏర్పాటు చేశానని శాడ శ్రీనివాస్ తెలిపారు. అరటాకులో భోజనం చేసిన అతిథులు ఎప్పుడో పాత రోజుల్లో అరటాకులో భోజనం చేశామని మళ్ళీ ఇన్నాళ్ళకు వెనుకటి రోజుల్లోని సాంప్రదాయాలను విలువలను గుర్తుచేసుకుంటూ ఈరోజు మీ ఇంట్లో ఆతిథ్యం స్వీకరించామని శ్రీనివాస్‌ను అభినందించారు.

## విద్యుత్ పరికరాల సీజ్...

**- అనుమతి లేకుండా నిల్వ చేశారని ఆరోపణ**



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో అనుమతి లేకుండా నిల్వ చేసిన విద్యుత్ సామానులను తహసీల్దార్ మజీద్ విద్యుత్ సిబ్బందితో కలిసి శుక్రవారం సీజ్ చేశారు. గతంలో మండలంలోని పలు విద్యుత్ లైన్ల నూతన కనెక్షన్ల కొరకు కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన గౌరయ్య అనే వ్యక్తి గాయత్రి ఏజెన్సీ పేరున కాంట్రాక్టు తీసుకున్నాడు. కొంత మేరకు పనులు చేసి చ ఏతులు దులుపుకున్నట్లుగా సమాచారం. దీంతో సెస్ ఎలక్షన్లతో అట్టి పనులకు బ్రేక్ పడగా లక్షల విలువ చేసే విద్యుత్ పరికరాలు ఉండగా వాటిని అధికారులు సీజ్ చేశారు. దీనిపై సెస్ ఏడి ఈశ్వర్ ప్రసాద్ విలేకరులకు వివరాలు వెల్లడించకపోవడం పలు అనుమానాలు నెలకొన్నాయి.

### రాజకీయ ఒత్తిళ్లే కారణమా...?

గతంలో సెస్ డైరెక్టర్‌గా పనిచేసిన అల్లాడి రమేష్ అధికార పార్టీలో కొనసాగిన విషయం అందరికీ తెలిసిన విషయమే. కానీ పార్టీలో విభేదాలు రావడంతో అల్లాడి రమేష్ టిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్నారు. మళ్ళీ బిజెపి పార్టీలో చేరి సెస్ డైరెక్టర్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓటమి చెందాడు. దీంతో అప్పటి నుండి రాజకీయ ఒత్తిళ్లతోనే విద్యుత్ పనుల కాంట్రాక్టర్ రమేష్ మేనమామ కావడం కారణంగానే ఈ విద్యుత్ పరికరాలను సీజ్ చేసినట్లు మండలంలో చర్చ జరుగుతుంది. శుక్రవారం సాయంత్రం వరకు అధికారులు సీజ్ చేసిన వివరాలను ప్రకటించలేదు. గోదాంలో ఉన్న సామానులు స్క్రాప్ పరికరాలు మాత్రమేనని కాంట్రాక్టర్ తెలిపారు. ఏది ఏమైనా విద్యుత్ పరికరాల సీజ్ వ్యవహారం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# కేశోరాంలో త్రిముఖ పోటీ

**- ఈ నెల 20న ఎన్నికలు -**
**ఊపందుకున్న ప్రచార పర్వం**

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కోలాహలం మొదలయ్యింది. ఈ నెల 20న గుర్తింపు కార్మిక సంఘానికి జరుగనున్న ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. గురువారం ఒక ప్యానల్ అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో త్రిముఖ పోటీగా మారింది. ఎన్నికల గుర్తులు కూడా కేటాయించడంతో అభ్యర్థులు తమ ప్రచార పర్వాన్ని ముమ్మరం చేశారు. మొత్తం 263 మంది కార్మికులు తమ ప్రతినిధులుగా అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోనున్నారు. రెండు సంవత్సరాల అనంతరం ప్రస్తుత ఎన్నికలు తెర మీదకు వచ్చాయి. ఆటో గుర్తుతో తాజా మాజీ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, మైన్స్ సీనియర్ కార్మికుడు దాడి మహేష్ ప్రధాన కార్యదర్శిగా బరిలో నిలిచారు. ధర్మచక్రం గుర్తుతో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ అధ్యక్షునిగా, రమేష్ మౌర్య ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్నారు. చేతిలో చెయ్యి గుర్తుతో కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, జిడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య అధ్యక్షునిగా, రాజశ్రీ సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్నారు. గతం కంటే భిన్నంగా ఈసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రచార పర్వానికి దాదాపు పది రోజుల సమయం ఉండేది. కానీ ఈసారి కేవలం ఎన్నికల తంతు మొత్తం వారం రోజుల్లో ముగుస్తుంది. అభ్యర్థులు సమయం తక్కువ ఉండటంతో గెలవడానికి అన్ని ప్రయత్నాలు ప్రారంభించారు.

## మద్యానికి, మాంసానికి అమ్ముడు పోవద్దు

- పని చేసే నాయకున్ని ఎన్నుకోండి
- ఉనికిని కాపాడుకోండి

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మద్యానికి, మాంసానికి అమ్ముడు పోయి కార్మికులు తమ ఉనికిని కొల్పోవద్దని, పని చేసే నాయకున్ని గుర్తించి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, కేశోరాం సిమెంట్ కర్మాగారం మాజీ అధ్యక్షుడు కౌశిక హరి కేశోరాం కార్మికులకు సూచించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కేశోరాంలో కార్మికులు తమ ఉనికిని కొల్పోయారని, దీని ద్వారా పలు విధాలుగా నష్టపోతున్న కార్మికులు మద్యానికి, మాంసానికి, డబ్బులకు, ఇతర కానుకలకు అమ్ముడుపోతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా గెలవడానికి నాయకులు ఇచ్చే తాయిళాలకు ఆశ పడితే చట్టపరంగా తమకు రావాల్సిన హక్కుల విషయంలో నాయకులను ప్రశ్నించలేకపోతున్నారని ఆయన అన్నారు. ట్రేడ్ యూనియన్ అంటేనే, కార్మికుడంటేనే శ్రమ జీవని, ప్రశ్నించే తత్వానికి కార్మికుడు మారు పేరని ఆయన అన్నారు. కార్మికులు తమకు అన్యాయం జరిగితే నాయకుల గల్ల పట్టి అడిగే పరిస్థితిలో ఉండాలే తప్పా దేహీ అనే పరిస్థితి తీసుకచ్చుకోవద్దని ఆయన అన్నారు. తాము ఓటేసి గెలిపించిన నాయకుడే గెలిచిన తరువాత తనకు రావాల్సిన హక్కుల విషయంలో ప్రతి పనికి రేటు ఫిక్స్ చేసి డబ్బులు డిమాండ్ చేయడం కేవలం ఎన్నికల సమయంలో తాము తీసుకున్న తాయిళాల వల్లనే అనే విషయాన్ని ఈ ఎన్నికల్లోనైనా కార్మికులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. నిజాయితీగా పని చేసే నాయకున్ని ఎన్నుకున్నట్లయితే అటు కర్మాగారానికి, ఇటు కార్మికులకు, వారి కుటుంబాలకు మేలు జరుగుతుందని కౌశిక హరి అభిప్రాయపడ్డారు. కేశోరాం కర్మాగారం ఎన్నికలంటేనే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఒక చెడ్డ పేరు మూటగట్టుకుందని అన్నారు. పోటీ చేయాలనుకునే నాయకులు ఈ ఎన్నికల బరిలో నిలిచేందుకు జంకుతున్నారని, కేశోరాం కార్మికులంటేనే ఓ అభిప్రాయం ఏర్పడిందని ఆయన అన్నారు. మంచి వాతావరణంలో ఎన్నికలు జరగడం శ్రేయస్కరమని, ఈ ఎన్నికల ద్వారానైనా కార్మికులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకొని పని చేసే నాయకునికి పట్టం గట్టాలని కౌశిక హరి అన్నారు.

### పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**కోనరావుపేట,ప్రభాతవార్త**

ఇంటి పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ రెండో శిక్షణలో భాగంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అవరణలో సామాజిక చిత్రం పఠం వేసి, అందులో ఉన్న దేవాలయాలు, సామాజిక భవనాలు,ప్రభుత్వ సంస్థలు,విద్యా సంస్థలు, ఇండ్ల పఠాలు వేసి అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత పై మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్‌యాదవ్, ఏపీవో శ్రీనివాస్,ఎస్‌బీఎం ట్రైనర్స్ సురేష్, ప్రదీప్,కార్యదర్శులు, ఎఫ్ఏఎస్‌లు పాల్గొన్నారు.

## వీణవంకలో అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంట



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల వ్యాప్తంగా గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దాదాపు 600 ఎకరాలలో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలోని నర్సింగాపూర్, వల్భాపూర్, లస్మక్కపల్లి, హిమ్మత్ నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నదని వ్యవసాయ అధికారులు క్షేత్రపర్యటన చేసి గుర్తించారు. మండలంలో దాదాపు 2100 ఎకరాలో మొక్కజొన్న రైతులు సాగుచేస్తున్నట్లు వ్యవసాయ అధికారి గణేష్ తెలిపారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపల్లి వణమ్మ కు చెందిన ఇంటిపై చెట్టు పడడంతో ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నదని, నిద్రిస్తున్న సమయంలో చెట్టు పక్కకు పడడంతో ప్రాణాలతో బయటపడినట్లు వణమ్మ తెలిపారు. అధికారులు ఆదుకోవాలని ఆమె కోరింది. కొండపాక గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిపై భారీ వృక్షం పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. స్థానిక జీపి సిబ్బందితో కలిసి అధికారులు, గ్రామస్థులు చెట్లను తొలగించి రహదారిని రాకపోకలకు అనుకూలంగా చేశారు. ఆకాల వర్షంతో మొక్కజొన్నతో పాటు వరి పంటకు నష్టం జరిగిందని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంగాడి తిరుపతి రెడ్డి, ఉప సర్పంచులు ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## సుందరగిరిలో స్వచ్ఛంధ రక్తదాన శిబిరానికి స్పందన

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో కార్స్ అడ్డా కరీంనగర్ యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో గురువారం రోజున మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు కార్స్ అడ్డా నిర్వాహకులు శ్రీమూర్తి సతీష్ తెలిపారు. లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఈ రక్తదానం శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా 25 మంది యువకులు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను అభినందిస్తూ సర్టిఫికేట్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, పోలోజు సంతోష్, రెడ్‌క్రాస్ సొసైటీ డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్ రమేష్, ట్రెజరీ ఎస్ జలంధర్‌రెడ్డి, పీచుపల్లి ఉపసర్పంచ్ బుద్దార్థి మహేందర్, వెంకటేశ్వర్లు, భీమ్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని గూడెం గ్రామంలో ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ముదిరాజ్‌ల సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, రైతుబంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావు, కొమ్ము బాలయ్య పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారందరికీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కమిటీ సభ్యులు వారి సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

## వివాహ వేడుకలకు హాజరైన జడ్పిటిసి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం బేతిగల్ గ్రామ సర్పంచ్ మోరే సారయ్య కుమారుడు భార్గవ్ వివాహం జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట ఫంక్షన్ హాల్‌లో జరుగగా జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు వూట్ల దేవయ్యలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వాహనదారులకు వాహన చట్టాలపై అవగాహన సదస్సు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి శుక్రవారం సిపి సుబ్బారాయుడు ఆదేశాల మేరకు వాహనదారులకు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. దీనికి సిపి ఆదేశాల మేరకు మండలంలోని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను, డాక్యుమెంట్ లేని వాహనాలను సీజ్ చేసి శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించి నంబర్ ప్లేట్లు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు పెట్టించి పెండింగ్ ఛలాన్లు క్లియర్ చేయించి వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకపోయినా, వాహన ధృవ పత్రాలు లేకపోయినా, త్రాగి వాహనాలు నడిపిన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతుందని వివరించారు.

## ఘనంగా మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కోనరావుపేట,ప్రభాతవార్త**

కోనరావుపేట మండలంలో బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కచ్చుకాయల మహేష్ ఆధ్వర్యంలో ఏనుగు మనోహర్‌రెడ్డి వేడుకలను నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో వేడుకలను జరుపుకోవాలని, మరింతా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఊరురా జన్మదిన వేడుకలను సైతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చారీ, బీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, మహేందర్, బాపురెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మన్, మల్లేశం, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయండి: రణపంగకృష్ణ

పెన్‌పహాడ్, మార్చి 17, (ప్రభాతవార్త):



ఈ నెల 19న రాయిని గూడెంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం దూపాడ్, లింగాల, గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం నాటి ఇసునూరు దొర్లను తరిమి కొట్టిన యోధురాలు ఎర్రజెండా ముద్దుబిడ్డ నిరంతరం ప్రజల పక్షాన అసెంబ్లీలోను అనేక సార్లు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని పోరాడినటువంటి యోధురాలు ప్రథమ వర్ధంతి నిర్వహిస్తుండగా ఈ సభను కార్మికులు కర్షకులు విద్యావంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చి రాములు, బాదే సత్యవతి, మట్టయ్య, సోమమ్మ, రవి, అనీల్, మధు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాతా కార్యక్రమం

అర్వపల్లి, మార్చి 17, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గురువారం మండల పరిధిలోని రామన్న గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు సాంస్కృతిక సారథి కళాకారులు కంటి వెలుగు, ఇతర సంక్షేమ పథకాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ వీరమ్మ, ఇంచార్జ్ ఎంపీఓ ఉపేందర్, తెలంగాణ సంస్కృత సారథి సూర్యాపేట లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్లు నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలి

అర్వపల్లి, మార్చి 17, (ప్రభాతవార్త):




ఈ నెల 19న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. అర్వపల్లిలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ దోపిడి దారులు, జాగిర్దర్, జమీందారు విధానానికి వ్యతిరేకంగా నిజాం ప్రభుత్వం గద్దె దిగేంతవరకు ఆయుధం బట్టి పోరాడిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. ఆమె పీడిత ప్రజల పక్షాన జీవితాంతం పోరాడి ఎర్రజెండాకే వన్నె తెచ్చిందన్నారు. ఈ నెల 19న సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని రాయనిగూడెంలో జరగనున్న వర్ధంతి సభకు అధిక సంఖ్యలో ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, మెడబోయిన సైదులు, మెడబోయిన లింగయ్య, ఉడుగు సైదులు, ఒగ్గె సాయమ్మ, మెడబోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన నాయకులు

పెన్‌పహాడ్, మార్చి 17, (ప్రభాతవార్త):



గురువారం అనారోగ్యంతో మృతి చెందిన టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగ రావు, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రసేనారావుల మాతృమూర్తి పొన్నమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబుగౌడ్ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతోపాటు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొన వెంకన్న, రాష్ట్ర వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్షులు కలంచర్ల సాదయ్యయాదవ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రావుల రాంబాబు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి వెంకన్న, కలంచర్ల రాము, చెరుకుపల్లి వెంకన్న, మామిడి సైదులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఆయుష్ అవుషధ కిట్ల పంపిణీ

ఆలేరు, మార్చి 17, (ప్రభాతవార్త):



ఆలేరు మండల హోమియో వైద్యాధికారి డాక్టర్ లలితా ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక బాలికల జేడీపీ పాఠశాలలోని అమ్మాయి లకు ఆయుష్ ప్రోగ్రామ్ ద్వారా హెల్త్ కిట్లను శుక్రవారం రోజున అంద జేశారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్య అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆయుష్ అడి షనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ, ఎమ్మెల్యే జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఇందిర, ఆలేరు మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, పల్లె సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నమ్మకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఆర్డీఆర్

పెన్‌పహాడ్, మార్చి 17, (ప్రభాతవార్త):



మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, రైసాస జిల్లా డైరెక్టర్ తూముల ఇంద్రసేనరావు సోదరుల మాతృమూర్తి తూముల పొన్నమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం మాజీ మంత్రి ఏఐసీసీ సభ్యులు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొనమ్మ లేని లోటు కుటుంబానికి పార్టీకి తీరని లోటని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు, నూకల సుదర్శన్‌రెడ్డి, కోతి గోపాల్‌రెడ్డి, మామిడి వెంకన్న, గార్లపాటి వెంకట్‌రెడ్డి, సందీప్ రాథోడ్, శివా నాయక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

అర్వపల్లి, మార్చి 17, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో అని రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు గురువారం ముగిసాయి. ఈ పోటీలలో మొదటి, రెండు స్థానాలలో శాలి గౌరారం మోత్కూర్ నిలిచాయి. మొదటి బహుమతి 25 వేలు, రెండవ బహుమతి 10 వేలు, షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహకుడు కేతిరెడ్డి శివారెడ్డి, గ్రామస్తులు సైదులు, సూర్య వర్ధన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, నరేష్, గణేస్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత


ఆలేరు, మార్చి 17, (ప్రభాతవార్త):



ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామానికి చెందిన బండి రామ్ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి శుక్రవారం రోజున కుటుం బాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జనగా శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ దశరథ గణేస్, బిక్షపతి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

అర్వపల్లి, మార్చి 17, (ప్రభాతవార్త):



సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ఎస్ మండలం నిమ్మికల్ సమీపంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ నాయకులు దగ్గుల వినోద్ మహేశ్వరి, అర్వపల్లిలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో కనుక సైదులు మాదవిల వివాహ వేడుకలకు జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, దావుల రామలింగయ్య, కనుక శ్రీనివాస్ దావుల లింగయ్య, బైరబోయిన పెద్దయ్య, దాసరి ఉపయ్య, తూటిపల్లి మల్లేష్, గుగ్గిల్ల వేణు, బైరబోయిన సంతు, కోమారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల రూరల్, మార్చి 17 (ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై గురు వారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా గుడివాడ మండలం బేతవోలు గ్రామానికి చెందిన పాతూరి జగదీష్(41) వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరాడు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారుకు రాగానే ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న కల్వ ర్టును ఢీకొట్టింది. దీంతో జగదీష్ తల, శరీర భాగాలకు తీవ్ర గాయా లయ్యాయి. జీఎంఆర్ పెట్రోలింగ్ సిబ్బంది గమనించి వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య హైమావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

# తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం విజయోత్సవ సంబరాలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

ఉమ్మడి రంగారెడ్డి హైదరాబాద్ మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన అభ్యర్థి ఎవిఎన్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ తరపున విజయోత్సవ సంబరాలు జగిత్యాల జిల్లాలో శుక్రవారం నిర్వహించి, మిఠాయిలు పంచారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.దేవయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇది గుణపాఠం కావాలని ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అయిల్నేని నరేంధర్‌రావు మాట్లాడుతూ సమస్యల సాధనలో ముందున్నటు వంటి తెలంగాణ ప్రాంత



ఉపాధ్యాయ సంఘం బలపరిచిన అభ్యర్థి గెలుపొందడం అనేది ఉపాధ్యాయ లోకానికి శుభ సూచకంగా భావిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల తగిన గుణపాఠం చెప్పవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ ఈ గెలుపు ఉపాధ్యాయ ఉద్యోగ మేధావి వర్గం కలిసికట్టుగా గెలిచిన గెలుపుగా భావించి ప్రభుత్వానికి తొత్తుగా మారిన ఇతర సంఘాలకు ఈ గెలుపు గుణపాఠం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు మహేశ్వర్‌శర్మ, జొన్నల పూర్ణచంద్ర, తీగల శ్రీనివాస్, రజనీకాంత్, గంగాధర్, రాజేంధర్, రవి, కాశెట్టి రమేష్, కోరుట్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# బల్దియాలో వాహనాల కొనుగోళ్ల అక్రమాలపై విజిలెన్స్ విచారణ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో గత రెండు సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన వాహనాలపై శుక్రవారం నాడు విజిలెన్స్ విచారణ జరిగింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 8 కోట్ల రూపాయల విలువైన వాహనాలను నగర పాలక సంస్థ అధికారులు కొనుగోలు చేశారు. పారిశుద్ధ్య విభాగంలో జరిగే వాహనాల కొనుగోలుపై భారీ అక్రమాలు జరిగాయని అనేక ఫిర్యాదులు అందాయి. రాష్ట్ర మున్సిపల్ అధికారులకు అనేక ఆరోపణలు అందడం, ఇటీవల కాలంలో కూడా కొనుగోళ్లపై విచారణ జరిపించాలని సిపిఐ పార్టీ కూడా విచారణకు డిమాండ్ చేయడం జరిగింది. ఈ



నేపథ్యంలో రాష్ట్ర మున్సిపల్ అధికారులకు కూడా సిపిఐ ఫిర్యాదు చేసింది. అలాగే గతంలో కూడా ఈ కొనుగోళ్ల విషయంలో అనేక అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. దరిమిలా శుక్రవారం నాడు విజిలెన్స్ అధికారులు, రామగుండం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వాహనాలను తనిఖీ చేశారు. కమీషనర్ సుమన్ రావుతో కూడా మాట్లాడినట్లు తెలిసింది. ఈ విషయాన్ని మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారని తెలిపారు. రాష్ట్ర అధికారులు కోరితే ఆ సందర్భంలో ఉన్న ఫైల్స్‌ను పంపిస్తామని తెలిపారు. ఇది ఇలా ఉండగా, రామగుండం బల్దియాలో జరుగుతున్న అవినీతి ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఈ వాహనాల కొనుగోల్లలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరపడం సంచలనంగా తయారయింది.

# ఆలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుంది

## - లక్కారంలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవంలో జడ్పి చైర్మన్

*ముత్తారం, ప్రభాతవార్త.*



గ్రామాల్లో ఆలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం లక్కారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో దేవతామూర్తి ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఉత్సవంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ శుక్రవారం పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన జడ్పి చైర్మన్‌కు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రామాయలం వద్ద రూ.7.60లక్షల డిఎంఎఫ్‌టి, సిడిపి నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి రవీందర్ రావు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు మాదాసి రమేష్ తదితరులున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలంలోని సీతంపేటకు చెందిన బియ్యాల కిరణ్‌కు 17,500 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు అయ్యింది. కిరణ్ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, ఈ చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు జడ్పి చైర్మన్ ఆదేశాలతో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ కిరణ్‌కు చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ ఓదెలు, యూత్ అధ్యక్షులు లక్కెరం నరేష్, డైరెక్టర్లు ఓదెలు, రమేష్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ మెంబర్స్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం పెద్దపీట సర్పంచి గొల్లె కావేరి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



విద్యార్థులకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు పాఠశాల గదులు ఆహల్లాద వాతావరణంలో ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని ధూళికట్ట సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్‌లు అన్నారు. శుక్రవారం ధూళికట్ట గ్రామంలో మన ఊరు మనబడి కింద మంజూరైన నూతన స్కూల్ భవనాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ భూసారపు రేవితి, ఎంపీడీవో శ్రీనివాస, మూర్తులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బకాయి చెల్లించకపోవడంతో భూమి వేలం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన బాలసాని నరేష్ తన అవసరం నిమిత్తం కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు గోదావరిఖని బ్రాంచ్‌లో అప్పు తీసుకొని బకాయిలు చెల్లించకపోవడంతో ధూళికట్ట గ్రామంలోని సర్వే నెంబర్ 611 లోగల 14 గుంటల భూమిని శుక్రవారం ధూళికట్ట సహకార సంఘం ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించగా ఇదే గ్రామానికి చెందిన సురభి ప్రభాకర్‌రావు అత్యధిక ధర పలికి సొంతం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచి గొల్లె కావేరి, అసిస్టెంట్ రిజిస్టార్ సేల్స్ ఆఫీసర్ కె.వంశీకృష్ణ, మేనేజర్లు రాధిక శశిధర్‌రావు ,రమేష్, సూపర్‌వైజర్లు సురేష్, సాగర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు సురేష్, సాగర్‌రెడ్డి, సీఈవో రవీందర్‌రెడ్డిలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఇల్లు దగ్ధం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*





ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన గొల్లె శంకరయ్యకు చెందిన ఇల్లు శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా కాలిపోయింది. ఇంటిలో ఉన్న బట్టలు సీడ్జీ కూలర్ టీవీ బియ్యం బస్తాలు నగదు భూమి పత్రాలు కాలిపోవడంతో నిలువ నీడ లేకుండా పోయిందని శంకరయ్య ఆవేదన వ్యక్తం చేసి కన్నీటి పర్యంతం అయ్యారు. పంచనామా చేసి సుమారు మూడు లక్షల వరకు నష్టం జరిగిందని తహసీల్దార్ నాగరాజమ్మ, ఆర్ఐ శైలజ తెలిపారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచి పెద్దోళ్ల ఐలయ్య కోరారు.

# ఆకాల వర్షంతో నేలరాలిన మొక్కజొన్న పంట

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం కురిసిన ఆకాల వర్షంతో మొక్కజొన్న పంట సుమారు 50 ఎకరాలు నేలమట్టమైనట్లు మండల వ్యవసాయ అధికారి నాగార్జున రావు తెలిపారు. ఆయనతో పాటు ఏఈవోలు మండలంలోని ఆశన్నపల్లి గ్రామంలోని మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఆ గ్రామానికి చెందిన ఎరుకల గణపతి, కూస హరీష్, ముసుకు తిరుపతి, తోట మల్లయ్య లకు చెందిన మొక్కజొన్న పంట నేలమట్టమైందని వారు తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలు పై అధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

*నేరేడుచర్లటౌన్ మార్చి 17 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 18న ఉదయం 11 గంటలకు ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండివో బి.శంకరయ్య తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు. మండలస్థాయి అధికారులు ఆయా శాఖల పూర్తి ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు : రామగుండం సీపీ





## - ఆత్మస్థైర్యంతో ప్రతి మహిళ ముందుకుసాగాలి
## - మీభద్రతే మాబాధ్యత-రెమా రాజేశ్వరి డిఐజీ

**రామగిరి, మార్చి17, ప్రభాతవార్త:** ఉన్నత విద్యతోనే మహిళలకు ఉత్తమ భవిష్యత్తుని, ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళాలని ప్రతి క్షణం మీభద్రతనే మామొదటి బాధ్యతని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్ (డిఐజీ)అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని పోలీస్ స్టేషన్ ఎస్సై కటిక రవి ప్రసాద్ ఆధ్వర్యంలో పన్నూరు గ్రామంలోని సాయిరాం గార్డెన్స్‌లో మహిళ భద్రత పోలీస్ బాధ్యతతో భాగంగా మహిళా సురక్ష మహిళ స్వశక్తి కరణ, ఉమెన్ సేఫ్టీ, ఉమెన్ ఎంపవర్మెంట్ అను పలు అంశాలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐసీఎస్ ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి అవగాహణ కార్యక్రమంలో పాల్గోన్న విద్యార్థుల, మహిళలను ఉద్దేశించి పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపీఎస్, గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్‌తో కలిసి సీపీ మాట్లాడారు. ప్రసుత్తం ఉన్నత చదువు, సాంకేతిక పరిజ్ఞానం తెలిసి అవగాహన ఉన్న మహిళలే ఎక్కువగా బాధితులైతున్నారని తెలుపడం బాధగా ఉందని అన్నారు. నిత్యం మహిళలపై వేధింపులు, అఘయిత్యాలు, సోషల్ మీడియాలో వేధింపులు, సైబర్‌క్రైమ్స్, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దీనిపై ఉన్నత చదవులు అభ్యసించిన విద్యార్థులు పూర్తి స్థాయిలో అవగాహణను విద్యార్థి దశ నుంచే పెంచుకోవాలన్నారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదడ్రులు నిత్యం కష్టపడుతూ మీపై నమ్మకంతో ఉన్నత చదువులకు పంపిస్తున్నారని వారి నమ్మకంను కోల్పోకుండా ప్రతిక్షణం ప్రత్యేక శ్రద్ధతో ఇష్టపడి చదువులు కొనసాగించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి వివిధ ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై చిన్నచిన్న తప్పులు చేస్తారని ఆ తప్పులను గ్రహించి సరిదిద్దుకుంటూ కష్టపడి ఉన్నత శిఖరాలను ఆవరోదించాలని ఆంకాక్షించారు. అదే విధంగా దేశంలో ఎక్కడ లేనటువంటి ఉమెన్స్ ఓరియెంటెడ్ సేఫ్టీ, షీ టీమ్స్, భరోసా సెంటర్, షీ షటిల్స్, తదితర కార్యక్రమాలను మహిళ భద్రత కోసం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇవన్నీ మహిళలకు మాత్రమే కాదని ప్రతి ఒక్క విద్యార్థులకు భారోసానని అన్నారు. ఉత్తమ భవిష్యత్తు కోరుకునే ప్రతి మహిళకు, అదే విధంగా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తున్న ప్రతి మహిళలకు ప్రతి క్షణం మీ భద్రతనే పోలీస్‌గా మా మొదటి బాధ్యతతో పని చేస్తున్నామన్నారు. అదే విధంగా ఈకార్యక్రమంలో పాల్గోన్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై వెంకటరమణ ఇంపాక్ట్‌తో మోటివేషన్ స్పీచ్‌ను కొనసాగించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపీఎస్, గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ గడిగొప్పుల సతీష్, మంథనఇ ముత్తారం ఎస్సైలు వెంకటేశ్వరని, రాములు, జెఎన్‌టీయూ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గోన్న అవగాహణను కల్పించుకున్నారు.

# దళిత బంధు యూనిట్లను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్





**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకాన్ని అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ టోపే శుక్రవారం పరిశీలించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో దళిత బంధు పథకం ద్వారా ఏర్పాటు చేసుకున్న పలు షాపులు, యూనిట్లను అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలించి పథకం యొక్క తీరు తెన్నులను, ఈ పథకం ద్వారా దళితులు ఎలాంటి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నారు. అలాగే సంవత్సర కాలం పాటు నిర్వహిస్తున్న షాపుల ద్వారా ఆర్థికంగా ఎలా ఎదిగారన్న విషయాల గురించి కులం కుశంగా అడిగి తెలుసుకున్నారు. దళిత బంధుపథకం దళితులకు వరం లాంటిదని దీనిని ప్రతి దళిత కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెంది మరి కొంత మందికి జీవనోపాధి కలిగే విధంగా ముందుకు సాగాలని దళిత బంధు లబ్ధిదారులకు సూచించారు. అనంతరం హుజురాబాద్ రోడ్డులోని పవన్ ఆటోస్టోర్ యజమాని అయిన మారుముల శ్రీనివాస్ తనీఖికి వచ్చిన అసిస్టెంట్ కలెక్టర్ ను శాలువాతో సత్కరించి దళిత బంధు పథకం ద్వారా తమకు వనగూరుతున్న లాభాల గురించి ఆర్థిక అభివృద్ధి గురించి కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ అధికారులు సురేష్, నాగార్జున, దళిత బంధు పథకంపై పరిశోధన సాగిస్తున్న అశోక్ బేరా, వెంకట్ నారాయణ, ప్రదీప్ కుంబ్లే పాల్గొన్నారు.

# మూడవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ప్రథమ భాష ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని శ్రీవాణి సహకార జూనియర్ కళాశాల,కాకతీయ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత తనిఖీ చేశారు.సౌకర్యాలను గురించి సిసి కెమెరా పనితీరు గురించి ఆరా తీసినారు మిగితా రోజుల్లో కూడా ఇదేవిధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు హాజరు కావాలని అన్నారు.ఎవరైనా విద్యార్థులు పరీక్షలు అంటే భయం,ఆందోళన చెందుతున్నట్లయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలిమానస్ టోల్‌ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి సలహాలు సూచనలు పొందాలని అడిషనల్ కలెక్టర్ సూచించినారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 180042557620 కు ఫోన్ చేసి కూడా ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలన్నారు.



# జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం

## - జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని శుక్రవారం కాయకల్ప బృందం సందర్శించిందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. కాయకల్ప బృందం ఆసుపత్రిలోని పరిశుభ్రత, హైజిన్ నిర్వహణ, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ఆసుపత్రిలో పేషంట్లకు అందుతున్న సేవలు, నాణ్యత వంటి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా జిల్లా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజనం నాణ్యత, భోజన నాణ్యతపై సర్వే నిర్వహణ చేశారని, మందుల ఖర్చు మొదలగు 350 అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారని, ఈ పరిశీలన నివేదికను కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్‌కు కాయకల్ప బృందం సమర్పించేందుకు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ రఘు, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రెహమాన్, డాక్టర్ స్టెల్లాలు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్. సుబ్బారాయుడు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్. సుబ్బారాయుడు అన్నారు. కరీంనగర్ సిపి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో గురువారం రాత్రి సమయంలో నాకాబాంది వాహనాలు తనిఖీ నిర్వహించారు. వాహన తనీఖీలలో తాగి వాహనం నడుపుతున్న వారిపై బ్రీత్ అనలైజర్ టెస్ట్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి మద్యం సేవించి వాహనాలు నడిపిన 18 మంది చోదకులపై కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా 4 కార్లు, ఒక ట్రాక్టర్, ఒక డీసీఎం వ్యాన్, 12 మోటారు సైకిళ్ళు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా పెండ్లీవారిని తీసుకుని వెళ్తున్న ఒక డిసిఎం వ్యాన్‌డ్రైవర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ డేంజరస్ డ్రైవింగ్ కేసు నమోదు చేశారు. అలాగే ఒక యమహా బైక్ రైడర్ వాహనాన్ని సైలెన్సర్ మార్చి నడుపుతున్నందున అతనిపై కేసు నమోదు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలాగే నెంబర్ ప్లేట్ లేకుండా తాగి వాహనాలు నడిపిన ఇవ్వరాదని, అలాగే నెంబర్ ప్లేట్ లేకుండా తాగి వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని తద్వారా వాహనదారులు ప్రమాదాలకు గురవడంతో వారి కుటుంబం చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు తమ కుటుంబ బాధ్యతను మర్చిపోకుండా మద్యం సేవించకుండా వాహనాలను నడిపినట్లయితే క్షేమంగా గమ్యస్థానం చేరి కుటుంబాలతో హాయిగా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని ఈ సందర్భంగా కమీషనర్ అన్నారు. ఈ వాహన తనిఖీల్లో కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు అడిషనల్ డిసిపి శ్రీనివాస్, హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, పట్టణ సిఐ రామచంద్ర రావు, స్థానిక ఎస్ఐ యూనిస్ అహ్మద్ ఖాన్, ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి, ఏఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# మార్చి 20లోగా ఖేలో ఇండియా సెంటర్ల ఏర్పాటుకు దరఖాస్తులు సమర్పించాలి

## - జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వై.తిరుపతి రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మార్చి 20లోగా ఖేలో ఇండియా సెంటర్ల ఏర్పాటుకు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సీనియర్ క్రీడాకారుల (అథ్లెటిక్స్), ఇతర క్రీడల కొరకు సంస్థల నుంచి పెద్దపల్లి జిల్లాలో ఖేలో ఇండియా సెంటర్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల క్రీడల కోసం సంస్థల నుంచి దరఖాస్తులను ఈ నెల 20లోగాజిల్లా యువజన, క్రీడల శాఖాధికారి పెద్దపల్లి కార్యాలయంలో అందించాలని, ఇతర వివరాలకు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసేందుకు దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవాలని వై.తిరుపతి రావు పేర్కొన్నారు.